## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:08 | శనివారం ఆగస్ట్ 15, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## స్వాతంత్ర్య దినోత్సవం ముందురోజు..

ఢిల్లీలో పలు ప్రాంతాలకు బాంబు బెదిరింపులు



2లో

## ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిన దేశ విభజన: ప్రధాని మోదీ

- దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసింది
- బాధితుల ధైర్యాన్ని కొనియాడిన ప్రధాని మోదీ
- చెల్లాచెదురైన కుటుంబాలు.. తీరని విషాదం
- బాధలను అధిగమించి జీవితాలను పునర్నిర్మించుకున్నారు
- దేశ ప్రగతికి బాధితుల సేవలు స్ఫూర్తిదాయకం
- సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకుందాం
- వికసిత్ భారత్ నిర్మాణానికి సమష్టిగా కృషి చేద్దాం



దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిందని ప్రధాని మోదీ (ఫ్రావీ వీశీఒఱ) అన్నారు. ఆ విభజన కారణంగా నష్టపోయిన బాధితుల ధైర్యాన్ని ప్రధాని కొనియాడారు. ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజున భారత ప్రభుత్వం 'పార్టిషన్ హరర్స్ రిమెంబరెన్స్ డే'ను నిర్వహిస్తోంది. దేశ విభజన, సామూహిక వలసల అనంతరం జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 2021 నుంచి కేంద్రం దీనిని పాటిస్తోంది. పేజి 2లో ▶

## తప్పు చేశా..


ఎవరూ ఆ రూట్‌లో అమెరికాకు వెళ్లొద్దు!



2లో

జలవనరుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

## తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత



"తాగునీటికి తొలి ప్రాధాన్యత ఇస్తూనే పారిశ్రామిక అవసరాలను సమతుల్యం చేయాలి. రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలి."
--- సీఎం చంద్రబాబు నాయుడు

- వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ
- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- డేటా సెంటర్ల నీటి వినియోగంపై దుష్ప్రచారం వద్దు
- భూగర్భ జలాల పెంపునకు జలధాత్రి, జలహారతి
- వెలిగొండ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుపై ప్రత్యేక అధ్యయనం

అమరావతి, ఆగస్టు 14 : రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే సమర్థవంతంగా నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

లోటు వర్షపాతం దృష్ట్యా రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలతో పాటు భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సచివాలయంలో శుక్రవారం ఆయన జలవనరుల శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**పోలవరం పనుల పురోగతి**

పోలవరం ప్రాజెక్టులో ఇప్పటివరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఎడమ కాలువ, ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు. భారీ వరదలు వచ్చినా పనులకు ఆటంకం కలగలేదని పేర్కొన్నారు. ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ కాపాడాలని సీఎం ఆదేశించారు.

**కాలువ పనుల గడువు**


వచ్చే ఏడాది మార్చి నాటికి విశాఖ వరకు ఎడమ కాలువ పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. పేజి 2లో ▶



## హైదరాబాద్-శ్రీశైలం హైవేపై ప్రమాదం: ఒకరి మృతి




రంగారెడ్డి: హైదరాబాద్-శ్రీశైలం హైవేపై జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ వద్ద హైవేపై ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై నుంచి కిందపడిన శివయాదవ్‌ను వెనక నుంచి వేగంగా వచ్చిన కారు ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో తాండ్రకు చెందిన శివయాదవ్ అక్కడిక్కడే మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# సంపాదకీయం

## ఈసారి కుల లెక్కలు గట్టెక్కలేవా?

జరిగిన ఘటనలను పునరావృతం చేయాలని చాలా మంది అనుకుంటారు. ఆశించినట్లుగా వాటిని పునరావృతం చేయలేరు. అయినా ప్రయత్నాలను ఆపరు. మానవ ప్రవర్తనలో దీన్ని సహజమే అనుకోవచ్చు. వైఫల్యాలను పునరావృతం చేయాలని మనం ఎవ్వరమూ అనుకోం. కానీ కులాల లెక్కింపు విషయంలో మాత్రం ఇప్పుడు ఆ ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటివరకూ అనధికారికంగా వెల్లడైన సమాచారాన్ని పరిశీలిస్తే దీన్నంత తేలికగా కొట్టేయలేం. దేశంలో మంచు అధికంగా ఉండే ప్రాంతాల్లో రెండో దశ జనాభా లెక్కల ప్రక్రియ త్వరలో ప్రారంభం అవుతోంది. అక్కడ జనాభా సంఖ్యతో పాటు ఏ కులానికి చెందిన ప్రజలు ఎందరున్నారన్న సమాచారాన్ని కూడా సేకరించాలి. సెప్టెంబరు ఒకటి నుంచి లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో కొన్ని ప్రాంతాల్లో ఇది జరగాలి. దాదాపు 15 రోజుల సమయమే ఇంకా మిగిలి ఉంది. ఇంతవరకూ కులాల సమాచారాన్ని ఏ విధంగా సేకరిస్తారన్న విషయాన్ని స్పష్టంచేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. గతంలో ఎప్పుడూ ఇంత జాప్యం జరగలేదు. బహుశా ప్రక్రియ ప్రారంభానికి ముందు చాలా తక్కువ వ్యవధిలో దాన్ని జారీచేస్తే వివాదాలను బాగా పరిమితం చేయగలమన్న ఉద్దేశమే దానికి కారణం కావొచ్చు. నోటిఫికేషన్ ఆలస్యం చేస్తున్నా జనాభాగణనలో పాల్గొనే సిబ్బందికి వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వటం దాదాపుగా పూర్తయింది. శిక్షణ సందర్భంగా ఒక విషయాన్ని స్పష్టంచేశారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల (ఎస్సీ, ఎస్టీ) విషయంలో గతంలో చేసినట్టే ఆయా కులాల, తెగల సమాచారాన్ని సేకరిస్తారు. అంటే కేంద్ర ప్రభుత్వం గుర్తించిన రాష్ట్రాల వారీ ఎస్సీ, ఎస్టీ జాబితాను అనుసరించి ఎవరు ఏ కులానికి చెందితే అక్కడ వారి సమాచారాన్ని నమోదుచేస్తారు. తాము ఎస్సీ వర్గానికి చెందినవారమని ఒక కుటుంబం చెబితే ఆ వర్గంలో ఏ కులమో తెలుసుకుని ఫాంలో సంబంధిత బ్రాకెట్‌లో టిక్కు పెట్టుకుంటారు. ఎస్టీల విషయంలోనూ అదే చేస్తారు. మరి వెనుకబడిన కులాల (బీసీలు) విషయంలో దీన్నే చేస్తారా అంటే? ఇప్పటివరకూ వస్తున్న సమాచారం ప్రకారం అలా చేసే అవకాశం కనపడటం లేదు. కేంద్ర జాబితాలో బీసీ కులాల సంఖ్యకు, రాష్ట్రాల జాబితాలోని బీసీ కులాల సంఖ్యకు చాలా తేడా ఉంది. ఉదాహరణకు తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 133 కులాలను బీసీలుగా గుర్తిస్తే కేంద్ర జాబితాలో 90 కులాలు మాత్రమే ఉన్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వం 346 కులాలను బీసీలుగా గుర్తిస్తే కేంద్రం మాత్రం 261నే పరిగణనలోకి తీసుకుంది. కాబట్టి తన జాబితా ప్రకారం బీసీల జనాభాను కులాల వారీగా గుర్తించటానికి కేంద్రానికి ఇబ్బందులు ఉన్నాయి. ఒకవేళ అలా చేస్తే కొన్ని వందల కులాలు ఆ జాబితాకు బయటే ఉండిపోతాయి. పోనీ రాష్ట్రాల వారీ బీసీల జాబితాను పరిగణనలోకి తీసుకుని వాటి ప్రకారం విడివిడి కులాల జనాభా లెక్కలను సేకరిస్తే వాళ్లందరినీ కేంద్ర బీసీ జాబితాలో చేర్చాలనే డిమాండు వెంటనే ఊపందుకుంటుంది. దాన్ని ఎదుర్కొని సమస్యను పరిష్కరించటానికి కేంద్రం సిద్ధంగా లేదు. బీసీల వర్గీకరణకు ఏర్పాటుచేసిన జస్టిస్ రోహిణి కమిషన్ ఇచ్చిన నివేదికకే ఇంతవరకూ అతీగతీ లేదు. 2017లో ఏర్పాటైన ఆ కమిషన్‌కు నివేదిక ఇవ్వటానికే ఆరేళ్లు పట్టింది. దాని సిఫార్సులు ఏమిటో ఇప్పటికీ బయటపెట్టలేదు. రిజర్వేషన్లకు బయట ఉన్న కులాలన్నిటినీ అగ్రకులాలే అనుకుంటే అవన్నీ వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో ఉన్నాయి. అక్కడి ఎస్సీ, ఎస్టీ, బీసీ జాబితాలను పరిగణనలోకి తీసుకుని ప్రతి రాష్ట్రానికి నిర్దిష్టంగా అగ్రకుల జాబితానో, నాన్ రిజర్వేషన్ కేటగిరీ జాబితానో రూపొందించాలి. దీనికి కేంద్రం ఆమోదముద్ర వేయాలి. దానికీ ఇప్పటికిప్పుడు సిద్ధంగా లేదని తెలుస్తోంది.

ఈ సమస్యలన్నిటినీ దృష్టిలో ఉంచుకుని గతాన్నే పునరావృతం చేయాలన్న నిర్ణయానికి కేంద్రం వచ్చినట్లు తెలుస్తోంది. 2011లో ఆనాటి యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) ప్రభుత్వం బీసీ జనాభా ఎంతో తేల్చాలన్న డిమాండుకు

## డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి మీడియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీస్ట్రక్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో

రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్దిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు.

ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే.. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించన్నట్లు చెప్పారు.

# ప్రాణాలు, ఆస్తుల రక్షణకే శాఖ ఆధునికీకరణ

**అమరావతి, ఆగస్టు 14 :**
అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపకశాఖను ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన సుమారు రూ.40 కోట్ల విలువైన 58 అగ్నిమాపక వాహనాలను సీడ్ యాక్సెస్ రోడ్డులో ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

**ప్రత్యేక వాహనాల వివరాలు**

గ్రామీణ ప్రాంతాల కోసం రూ.18.68 కోట్లతో 25 వాహనాలు, నిరంతర నీటి సరఫరాకు రూ.14.79 కోట్లతో 20 వాటర్ బౌజర్లు, రద్దీ ప్రాంతాల కోసం రూ.6.37 కోట్లతో 13 క్విక్ రెస్పాన్స్ వాహనాలను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో వాటర్ బౌజర్ 14 వేల లీటర్ల సామర్థ్యం కలిగి ఉందని వివరించారు.

**దశలవారీగా ఆధునికీకరణ**

రూ.252.86 కోట్ల వ్యయంతో దశలవారీగా పరికరాలు సమకూరుస్తున్నామని సీఎం చెప్పారు. తొలిదశలో రూ.33 కోట్లతో 65 వాహనాలు ఇవ్వగా, ఇప్పుడు రెండో దశలో 58 వాహనాలు ప్రారంభించామని, త్వరలో మూడో దశ చేపడతామని పేర్కొన్నారు.

**మౌలిక వసతుల బలోపేతం**

రూ.2.25 కోట్ల వ్యయంతో 17 కొత్త ఫైర్ స్టేషన్ భవనాలు నిర్మిస్తున్నామని, మరో 36 స్టేషన్లను ఆధునీకరిస్తున్నామని సీఎం తెలిపారు. కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ పాల్గొన్నారు.

# నేరస్థుల కోసమే జగన్ జైలు యాత్రలు

వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధితుల కంటే నేరస్థులపైనే ఎక్కువ సానుభూతి చూపుతూ జైలు యాత్రలు చేయడం రాజకీయాలకే కలంకమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. నిబంధనలు తెలిసినా కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకే జగన్ నాటకాలాడుతున్నారని ఆయన విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు.

**ప్రజలను విస్మరించి జైళ్ల బాట**

# ఆల్వార్ సదనంలో ఆరోపణల కలకలం!

మొదటిపేజీ తరువాయి

**పద్మావతి కాంట్రాక్టర్ మేనేజర్ ప్రవరాఖ్యుడిపై పలు ఆరోపణలు..**
**విచారణకు డిమాండ్**
**అధికార పార్టీ పేరు చెప్పి రెచ్చిపోతున్న మేనేజర్.**
**దేవాదాయ శాఖ కమిషనర్ ఇప్పటికైనా సరే ద్వారకా తిరుమల ఆలయం వైపు కన్నెత్తి చూడాలని భక్తులు విమర్శలు.**
**ఎవరికి ఎంత వాటా ఈ మేనేజర్ ఇక్కడ చేయుట గల కారణాలు ఏమిటి.**

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ఆగస్టు 14 /టి .రమేష్.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థాన పరిధిలోని ఆల్వార్ సదనం ఇప్పుడు వివాదాస్పద ఆరోపణలతో చర్చనీయాంశంగా మారింది. పద్మావతి కాంట్రాక్టర్ మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రవరాఖ్యుడు వ్యవహారశైలిపై పలువురు సిబ్బంది, భక్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మహిళా సిబ్బందిని విధుల పేరుతో వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

### రూమ్ క్లీనింగ్ పేరుతో ఏం జరుగుతోంది?

అందుతున్న ఆరోపణల ప్రకారం.. ఆల్వార్ సదనంలో పనిచేస్తున్న కొంతమంది మహిళా సిబ్బందిని సూపర్వైజర్ల సహాయంతో బండిపై సంబంధిత గదుల వద్దకు తీసుకెళ్లించి, రూమ్ క్లీనింగ్ తదితర విధుల పేరుతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి వాస్తవ పరిస్థితి ఏమిటన్నది అధికారిక విచారణ ద్వారానే తేలాల్సి ఉంది.

ఇదే సమయంలో మహిళా సిబ్బంది ఒక వ్యక్తికి వ్యక్తిగత సేవలు చేస్తున్నట్లుగా కనిపిస్తున్న ఒక దృశ్యం కూడా బయటకు రావడంతో మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఆ దృశ్యం ఎప్పుడు, ఎక్కడ, ఏ సందర్భంలో చిత్రీకరించబడిందో, అందులో కనిపిస్తున్న చర్యకు అసలు నేపథ్యం ఏమిటో అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

### దేవస్థానంలో విధులా.. వ్యక్తిగత వ్యవహారాలా?

భక్తులు పవిత్రంగా భావించే దేవస్థాన పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది విధులు, బాధ్యతలు స్పష్టంగా ఉండాలి. కాంట్రాక్ట్ సిబ్బందిని అధికారిక విధులకే పరిమితం చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ నిర్వాహకులపై ఉంటుంది.

అయితే విధుల పేరుతో మహిళా సిబ్బందిని వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది.

### సీసీ కెమెరాలు పరిశీలిస్తే అసలు విషయం బయటపడుతుందా?

ఆల్వార్ సదనంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల దృశ్యాలను సంబంధిత తేదీలు, సమయాలతో పరిశీలిస్తే ఆరోపణల్లో వాస్తవం ఎంతవరకు ఉందో నిర్ధారించే అవకాశం ఉంది. అలాగే సిబ్బంది డ్యూటీ రిజిస్టర్లు
సూపర్వైజర్ల హాజరు, విధుల వివరాలు సంబంధిత గదుల వద్ద సిబ్బంది కదలికలు
సీసీ కెమెరా రికార్డింగులు
మహిళా సిబ్బంది వాంగ్మూలాలు
కాంట్రాక్టర్ సంస్థకు సంబంధించిన విధుల కేటాయింపు రికార్డులు
వీటన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

### ఆరోపణలు నిజమైతే చర్యలు తప్పవా?

ఇక్కడ అసలు ప్రశ్న ఒక్కటే ఆరోపణలు నిజమా? కాదా?

నిజమైతే దేవస్థాన పరిధిలో విధుల నిర్వహణపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తడమే కాకుండా, సంబంధిత వ్యక్తులపై క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆరోపణలు అవాస్తవమైతే, అదే విషయాన్ని అధికారికంగా వెల్లడించి అనుమానాలకు తెరదించాల్సిన బాధ్యత కూడా దేవస్థాన అధికారులపైనే ఉంటుంది.

### అధికారులు స్పందిస్తారా?

పవిత్రమైన దేవస్థాన ప్రాంగణంలో పనిచేస్తున్న సిబ్బంది గౌరవం, భద్రత, విధి నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శక విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

ఆరోపణలు బయటకు వచ్చినా మౌనం ఎందుకు?

సీసీ కెమెరాలు ఉన్నప్పుడు నిజానిజాలు తేల్చేందుకు వెనుకడుగు ఎందుకు?మహిళా సిబ్బంది విధుల విషయంలో స్పష్టమైన పర్యవేక్షణ ఉందా?కాంట్రాక్టర్ సంస్థకు దేవస్థానం అధికారులు ఏమైనా ఆదేశాలు జారీ చేశారా?అనే ప్రశ్నలు ఇప్పుడు భక్తులు, సిబ్బంది నుంచి వినిపిస్తున్నాయి.ఆరోపణలను నిజాలుగా తేల్చడం కాదు.. నిజమేమిటో తేల్చాల్సిన బాధ్యత అధికారులది. సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, సీసీ కెమెరాలు, డ్యూటీ రికార్డులు, సిబ్బంది వాంగ్మూలాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని భక్తులు కోరుతున్నారు.ఈ వ్యవహారంపై దేవస్థానం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఆరోపణలకు సమాధానం చెబుతారా? లేక మౌనాన్నే కొనసాగిస్తారా? అన్నదే వేచి చూడాల్సిందే. జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఈ ఈ భాస్కర్ ని వివరణ కోరగా మేనేజర్ కి నోటీసులు జారీ చేశామన్నారు. మరిన్ని వివరాలతో మీ జన సముద్రం న్యూస్.

# ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిన దేశ విభజన: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

“ఈ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసింది. ఎన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. నాడు విభజన గాయాల బాధితులు ప్రియమైన వారిని కోల్పోయారు. అంతులేని బాధను అనుభవించారు. అంతటి భయానక పరిస్థితుల నుంచి ప్రజలు తమ జీవితాలను పునర్నిర్మించుకున్నారు. ప్రతికూలతలను విజయంగా మార్చుకున్నారు. దేశ ప్రగతికి దోహదపడ్డారు. సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించడానికి, వికసిత్ భారత్ నిర్మాణానికి సమష్టిగా కృషిచేసేలా వారి జీవితాలు మనందరికి స్ఫూర్తినిస్తాయి” అని మోదీ పేర్కొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం ముందురోజు..

మొదటిపేజీ తరువాయి

స్వాతంత్ర్య దినోత్సవానికి ముందురోజు దేశరాజధాని దిల్లీ (ఐవశ్రీష్ట్రఱ)లో బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. దిల్లీ హైకోర్టు, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సహా ఇతర ప్రాంతాలకు శుక్రవారం బెదిరింపు మెయిల్ వచ్చింది. ఖలిస్థాన్ పేరిట దీనిని పంపినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

దిల్లీ హైకోర్టులో శనివారం మధ్యాహ్నం 2.11 గంటలకు బాంబు పేలుతుందని, ఆ తర్వాత దిగువ కోర్టుల్లో పేలుళ్లు జరుగుతాయని ఆ మెయిల్‌లో దుండగులు హెచ్చరించారు. ఖలిస్థానీ వేర్పాటువాద సభ్యులు ఇప్పటికే రాజధాని నగరానికి చేరుకున్నారని పేర్కొన్నారు. జామ్‌నగర్ హౌస్, ఝండేవాలన్ బిల్డింగ్, సాకేత్ ఆఫీస్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఆఫీస్, విమానాశ్రయం టర్మినల్–3, దిల్లీ మెట్రో, అంబాలాకు వెళ్లే రైళ్లు.. ఇలా పలు ప్రదేశాలను దుండగులు మెయిల్‌లో ప్రస్తావించారు.

స్వాతంత్ర్య దినోత్సవం కావడంతో దిల్లీలో ఇప్పటికే కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమల్లో ఉన్నాయి. ఈ బెదిరింపు మెయిల్ నేపథ్యంలో భద్రతా సిబ్బంది మరింత అప్రమత్తయ్యారు. అందులో చెప్పిన ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతానికి అనుమానాస్పదంగా ఏమీ గుర్తించలేదని అధికారిక వర్గాల సమాచారం.

# తప్పు చేశా..

## ఎవరూ ఆ రూట్‌లో అమెరికాకు వెళ్లొద్దు!

మొదటిపేజీ తరువాయి

భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ కొందరు ప్రమాదకరమైన ‘డంకీ’ మార్గాల్లో అమెరికా సహా ఇతర విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో డంకీరూట్‌లో మెక్సికోకు వెళ్లిన ఓ పంజాబ్ యువకుడి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఏజెంట్ల మాటలు నమ్మి తాను మోసపోయానని.. ఎవరూ డంకీ మార్గం లో విదేశాలకు వెళ్లొద్దని అతడు చేతులు జోడించి వేడుకుంటున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. సురక్షితంగా తీసుకువెళ్తామని నమ్మించి.. డంకీ మార్గంలో మెక్సికో (వీవఞఱషీ)కు తీసుకువెళ్లిన ఏజెంట్లు తనను బంధించారని ఆరోపించారు. వారి నుంచి తప్పించుకొనేందుకు ప్రయత్నించగా.. తనపై తీవ్రంగా దాడి చేశారన్నారు. మరో వ్యక్తి సాయంతో తాను తప్పించుకోగలిగానని.. తీవ్ర గాయాల కారణంగా నడవలేని స్థితిలో ఉన్నానని పేర్కొన్నారు. అలాంటి ఏజెంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని భారతీయులకు సూచించారు. గురువారం పోస్ట్ చేసిన ఈ వీడియోలో అతడి పేరు, చిరునామా వంటి విషయాలను వెల్లడించలేదు.

ఏమిటీ డంకీ రూట్?

విదేశాలకు అక్రమంగా వెళ్లేందుకు అనుసరించే మార్గాన్నే ‘డంకీ’ రూట్‌గా వ్యవహరిస్తుంటారు (ణబఅఎఱ తీశీబ్వ). ఇది పంజాబీ వాడుక భాష నుంచి వచ్చింది. అంటే ఎటువంటి ప్రణాళిక లేకుండా ఒకచోట నుంచి మరోచోటకు వెళ్లడం. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, షిప్ కంటైనర్లు, వాహనాల్లో రహస్య కంపార్టుమెంట్లలో దేశ సరిహద్దులు దాటిస్తారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఏజెంట్లు డబ్బులు వసూలు చేస్తారు. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తారు. యూరోపియన్ యూనియన్ ఇచ్చే షెంజెన్ టూరిస్టు వీసాతో ఈ పద్ధతి మొదలవుతుంది. దీనివల్ల 26 దేశాల్లో తిరిగేందుకు వీలుంటుంది. నకిలీ దస్త్రాలు లేదా వాహనాల్లో రహస్యంగా యూకే లేదా అమెరికా దేశాలకు వెళ్లేందుకు అక్కడి కన్సల్టెంట్ల సాయం తీసుకుంటారు. కొందరు భారతీయులు మాత్రం కెనడా, అమెరికా, యూకేలకు అక్రమంగా వెళ్లేందుకు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు.

# తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

ఈలోగా అనకాపల్లి వరకు ఉన్న చెరువులు, రిజర్వాయర్లను నింపాలని ఆదేశించారు. రెండు కాలువల్లో 17,500 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యానికి తగినట్లు పనులు చేపట్టాలని, పోలవరం పరిసరాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు.

**డేటా సెంటర్ల నీటి వినియోగం**

డేటా సెంటర్ల నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని, వీటికి మొత్తంగా 3.5 టీఎంసీల నీరు సరిపోతుందని సీఎం పేర్కొన్నారు. ఈ వాస్తవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తాగునీటికి తొలి ప్రాధాన్యత ఇస్తూనే పారిశ్రామిక అవసరాలను సమతుల్యం చేయాలని, రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలని చెప్పారు.

**జల రవాణా, అనుసంధానం**

జలధార, జలహారతి ద్వారా భూగర్భ జలాలు పెంచాలని సీఎం ఆదేశించారు. గోదావరి జలాలను ఉత్తరాంధ్ర, కృష్ణా డెల్టాలకు సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. విశాఖ నుంచి అమరావతి వరకు అంతర్గత జల రవాణా మార్గాల అనుసంధానానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు.

**ప్రాధాన్యతా ప్రాజెక్టులు**

రాష్ట్రంలో గుర్తించిన 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని స్పష్టం చేశారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువ ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

**నిర్వాసితుల సమస్యల పరిష్కారం**

వెలిగొండ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, నిర్వాసితుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సీఎం చెప్పారు. జలవనరుల శాఖ ఆధీనంలోని భూములను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్‌రెడ్డి అలా మాట్లాడటం సరికాదు:

హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్‌తో సంబంధం లేని వాళ్లకే కీలక పదవులు: రాజగోపాల్‌రెడ్డి

‘కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన, ఆందోళనను అర్థం చేసుకుంటాం. పార్టీకి సంబంధించి నాలుగు గోడల మధ్య చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా మాట్లాడకూడదు. రాజగోపాల్‌రెడ్డి ప్రజా నాయకుడు.. నాకు మంచి మిత్రుడు. గీత దాటి మాట్లాడకూడదు.. ఆయన అలా మాట్లాడటం సరికాదు. సమయం వచ్చినప్పుడు అవకాశాలు ఉంటాయి. ఏం మాట్లాడినా అధిష్ఠానం దృష్టికి వెళ్తుంది. బిల్లుల విషయంలో ఒక క్రమపద్ధతిలో ముందుకెళు తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మేం చేయట్లేదు” అని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివాళ్లు ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తున్నారంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు.

## శ్రావణ మాసం తొలి శుక్రవారం భద్రకాళీ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

- భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న అడిషనల్ డైరెక్టర్ పద్మజ
- ఓడిబియ్యం, చీరలు సమర్పించి అమ్మవారిని వేడుకున్న భక్తులు
- భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు: ఈఓ రామల సునీత

**హనుమకొండ ఆగస్టు 14(జనసముద్రం)**





వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది.అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు.శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేక భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం, ప్రసాద వితరణ వంటి ఏర్పాట్లు చేపట్టారు.ఆలయ సిబ్బంది భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ దర్శన ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.ప్రముఖుల ప్రత్యేక పూజలు

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ ఽ అకౌంట్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి పద్మజ తదితర ప్రముఖులు శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు.వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.పూజా కార్యక్రమాల అనంతరం ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించారు. అనంతరం ప్రసాదాలను అందజేశారు.శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడంతో శ్రీ భద్రకాళీ దేవస్థానంలో పండుగ వాతావరణం నెలకొంది.శ్రీమతి రామల సునీత, కార్యనిర్వహణాధికారి, శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం చేపట్టినట్లు తెలిపారు.

## కడ్తాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి

**కడ్తాల్ ప్రతినిది శ్రీకాంత్ గుప్తా ( ఆగస్టు 14)**



కల్వకుర్తి మండలం
తాండ్ర గ్రామానికి చెందిన 24 ఏళ్ల బొట్టే శివ (ా/శీ యాదయ్య) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పని నిమిత్తం కల్వకుర్తికి వచ్చిన శివ, పని ముగించుకుని బైక్‌పై తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

పోలీసుల వివరాల ప్రకారం.. గురువారం (ఆగస్టు 13) రాత్రి సుమారు 9 గంటల సమయంలో కడ్తాల్ మండల పరిధిలోని జాతీయ రహదారి -765 రోడ్డుపై, పోలీస్ స్టేషన్ దాటిన తర్వాత ఫ్రంట్‌లైన్ వెంచర్ ఎదురుగా ఈ ప్రమాదం జరిగింది. కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం శివ ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టినట్లు తెలిపారు.

ఈ ప్రమాదంలో శివ తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న మృతుడి బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

మృతుడి బావ ఇప్పలపల్లి నాగార్జున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కడ్తాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని గుర్తించి, దాని ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు కడ్తాల్ ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.

ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## శృంగేరి మహాసంస్థానం భద్రాచలం శ్రీ అంబా సత్రంలో ఘనంగా జరిగిన స్వామివారి ఆరాధనోత్సవం.

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





శ్రీ అంబా సత్రం వ్యవస్థాపకులు సాక్షాత్ శ్రీరామ లక్ష్మణులే భక్తులకు అన్న ప్రసాదం వండి వడ్డించిన అన్నదాన సత్రం స్థాపించి శ్రీ సీతారాముల దర్శనార్థం భద్రాచలం వచ్చే భక్తులకు ప్రతినిత్యం అన్న సం తర్పణ చేసిన

నిష్కల్మష రామ భక్తులు శ్రీ పమిడిగటం వెంకటరమణ హరిదాసు గారి 107వ ఆరాధ నోత్సవం ధర్మాధికారి కృష్ణమోహన్ గారి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ముందుగా గణపతి పూజతో ప్రారంభించి స్వామివారి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహత్కార్యం సందర్భంగా వేద పండితులను, పౌరోహితులను పమిడిగటం వారి వారసులు వెంకటరమణ శర్మ దంపతులు పండితులను సత్కరించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు వేద పండితులు శుభాశీస్సులు అందించారు. అనంతరం పండితులకు, భక్తులకు శృంగేరి సంస్థానం వారు అన్నసంతర్పణ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ అంబాసత్రం పూర్వ అధ్యక్షులు పలివెల సాంబశివరావు, రామావఝుల. రవికుమార్, అంబా సత్రం మేనేజర్, స్మార్త పాఠశాల ఉపాధ్యాయులు పెనుమర్తి. సూర్యనారాయణ శర్మ, విద్యార్థులు, మరియు శశికాంత్ శర్మ, రామాయణం శర్మ, రామాయణం పారాయణికులు కృష్ణమాచార్యులు, రామాలయం ఋగ్వేద పండితులు ప్రసాద్ శర్మ, తూము. చంద్రశేఖర్, మాస శివరాత్రి అభిషేకం కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చే ఏడాది శ్రావణమాసంలో నిర్వహించే స్వామివారి ఆరాధన మహోత్సవాన్ని ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్వాహకులు, భక్తులు అభిప్రాయపడ్డారు. ఈ శ్రావణమాసంలో అంబాసత్రంలో నిర్వహించు వరలక్ష్మి వ్రతము ఇతర ప్రత్యేక పూజల లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి శుభాశీస్సులు పొందాలని ధర్మాధికారి కృష్ణమోహన్ తెలియజేశారు.

## మైసిగండి గ్రామంలో యువకుడి ఆత్మహత్య

**కడ్తాల్ న్యూస్ ( ఆగస్టు 14)జనసముద్రం**



మైసిగండి గ్రామంలో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మైసిగండి గ్రామానికి చెందిన జబ్బర్ లాల్, వయస్సు 28 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. సుమారు మూడున్నర సంవత్సరాల క్రితం అచ్చంపేటకు చెందిన సంగీతను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఆదాయం సరిపోకపోవడంతో సుమారు ఏడు నెలల క్రితం జబ్బర్ లాల్ భార్య, పిల్లలతో కలిసి మైసిగండి గ్రామానికి వచ్చి అక్కడి పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు. అతని భార్య సంగీత కూడా అదే పెట్రోల్ బంకులో స్వీపర్‌గా పనిచేస్తోంది.

ఫిర్యాదు మేరకు.. సుమారు మూడు నెలల క్రితం సంగీతకు అదే పెట్రోల్ బంకులో పనిచేసే మరో వ్యక్తితో పరిచయం ఏర్పడిందని, వారిద్దరూ ఫోన్, సామాజిక మాధ్యమాల ద్వారా తరచూ మాట్లాడుకునేవారని పేర్కొన్నారు. ఈ విషయం జబ్బర్ లాల్‌కు తెలియడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగినట్లు ఫిర్యాదులో తెలిపారు. కుటుంబ కలహాలు, భార్యపై ఉన్న అనుమానాల నేపథ్యంలో జబ్బర్ లాల్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు పేర్కొన్నారు.

ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో జబ్బర్ లాల్ తన అద్దె ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి చూడగా తలుపు లోపలి నుంచి గడియ వేసి ఉండటంతో స్థానికుల సహాయంతో తలుపు తెరిచి చూడగా జబ్బర్ లాల్ మృతి చెందిన స్థితిలో కనిపించాడు.

ఈ ఘటనపై మృతుడి అక్క రామావత్ స్వరూప కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కడ్తాల్ ఎస్ఐ బి.ఎస్.ఎస్. వరప్రసాద్ తెలిపారు.

## ఇసుక ర్యాంపులను వెంటనే రద్దుచేయాలి : ధర్మరాజుల శంకర్ .

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 14.**




పినపాకమండలం ,జానంపేట లో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపులపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధర్మరాజుల శంకర్ ధ్వజమెత్తారు. జానంపేట,సర్జిత్పల్లి ఇసుక ర్యాంపులనుండి అధికవేగంతో వందలకొద్ది లారీలు అధికవేగంతో ప్రయాణిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. జానంపేట ఇసుక ర్యాంపులకు వెళ్ళేదారిలో ప్రజాసంబంధిత కార్యాలయాలు,ఆసుపత్రులు ఉన్నాయి. ఈ దారిలో ప్రజలు ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా ముక్కు పచ్చలారని పసిపిల్లలు పాఠశాలలకు వెళ్ళాలంటే భయపడుతున్నారు. తిరిగి వచ్చేవరకు పిల్లల తల్లితండ్రులు బిక్కుబిక్కుమని ఎదురుచూస్తున్నారు. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూ మనుషుల రక్తాన్ని కళ్ల చూస్తున్నారు ఇసుక ర్యాంపుల నిర్వాహకులు. ఇటువంటి రహదారికి ఇసుక లారీల పర్మిషన్ ఉండదు. ఎవరి అండదండలతో ఈ పాపానికి వడిగట్టి ఇసుక లారీల రవాణా చేపిస్తూ , ప్రజల రక్తాన్ని కళ్ల చూస్తూ,గోదావరిని గుల్ల చేస్తూ ప్రజల ప్రాణాలను,సొమ్మును కాజేయడానికి సిద్ధపడుతున్నారని ప్రశ్నించారు. వెంటనే ఈ దారి గుండా ఇసుక లారీల రవాణాను ఆపివేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అతి త్వరలో జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు తెలిపారు.

## కోడిపందాలు స్థావరంపై దాడి

**జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**



అశ్వరావుపేట మండలం గుమ్మడివల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కోడిపందాలు నిర్వహిస్తు సమాచారం పై అశ్వరావుపేట ఎస్సై యాయతి రాజు మరియు సిబ్బంది మెరుపు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 2 రెండు మోటర్ సైకిల్ 1గాయపడిన కోడిపుంజు 2100/- నగదు స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగింది. పేకాట,కోడిపందాలు వంటి జుదలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఈ.సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని అశ్వరావుపేట ఎస్ఐ యాయతి రాజు సూచించారు. ప్రజలు జు దం సంబంధించిన సమాచారాన్ని డయల్ 112 కి కాల్ చేసి సమాచారాన్ని అందించగలరని విజ్ఞప్తి చేశారు.

## రేషన్ షాపుల వద్ద ఈ -కేవైసి పెండింగ్ జాబితాలను కనిపించేలా పెట్టాలి..

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**





రేషన్ షాపుల వద్ద ఈ -కేవైసి పెండింగ్ జాబితాలను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని కీసర ఆర్డీఓ మరియు కీసర ఎంఆర్ఓ కి విజ్ఞప్తి చేసిన కీసర మండల సమాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, కీసర మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు కొమ్ము సుదర్శన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారుల ఈ -కేవైసి ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి ఆగస్టు 31 వరకు గడువు పొడిగించిన సంగతి తెలిసిందే . ఇదే సమయంలో రాష్ట్రంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కూడా ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఇంకా ఈ -కేవైసి పూర్తి చేయని లబ్ధిదారులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరం.ఈ నేపథ్యంలో, ప్రతి రేషన్ షాపు వద్ద ఈ -కేవైసి పూర్తయిన వారి జాబితా, అలాగే ఇంకా పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల జాబితాను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని కోరుతున్నాము.దీంతో కుటుంబ సభ్యుల్లో ఎవరి ఈ -కేవైసి పూర్తయిందో, ఎవరిది పెండింగ్‌లో ఉందో లబ్ధిదారులు సులభంగా తెలుసుకోగలరుపెండింగ్‌లో ఉన్న వారు గడువు లోపల తమ ఈ -కేవైసి పూర్తి చేసి, స్మార్ట్ రేషన్ కార్డు జారీ లేదా యాక్టివేషన్‌లో వచ్చే సమస్యలను నివారించుకోవచ్చు . అలాగే, స్థానిక అధికారుల సాయం తీసుకొని అవసరమైన మార్గదర్శకత పొందే అవకాశం కూడా ఉంటుందిఅందువల్ల, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి, ప్రతి రేషన్ షాపు వద్ద:ఈ -కేవైసి పెండింగ్ జాబితాలను స్పష్టంగా ప్రదర్శించాలి.ఈ -కేవైసి ప్రక్రియకు సంబంధించిన సూచనలు, అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచాలి.లబ్ధిదారులకు అవసరమైన ప్రాథమిక మార్గదర్శకత కల్పించాలి.తెలంగాణ ప్రభుత్వం పేద మరియు అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత అందేలా స్మార్ట్ రేషన్ కార్డుల వ్యవస్థను ముందుకు తీసుకురావడం ప్రశంసనీయం . ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, లబ్ధిదారులకు మరింత సౌలభ్యం కల్పించాలని కోరడం జరిగింది.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కంద పెద్ద నర్సింహా

**రంగారెడ్డి జిల్లా న్యూస్ (ఆగస్టు 14)జనసముద్రం**



దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహా.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ సమాజంలో సమానత్వం, సోదరభావం, ఐక్యతను పెంపొందించాలని ఆయన కోరారు. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షిస్తూ మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి : ఎమ్మెల్యే జూలకంటి పిలుపు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 14;**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణంను కాపాడాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పిలుపునిచ్చారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో, మాచర్ల మున్సిపల్ శాఖ వారి సహాయంతో మాచర్ల జూనియర్స్ జడ్జ్ కోర్టు దగ్గర నుండి మార్కెట్ యార్డు వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా 14.08.2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై ముందుగా శ్రీరామ కృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి మరియు సభ్యులతో కలసి మొక్కలను నాటారు. అనంతరం బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులు



వల్ల , ఎల్ నినో ప్రభావం వల్ల ప్రజలు వర్షాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క చోట మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. రైతులు తమ పొలాల్లో కూడా తప్పనిసరిగా చెట్లు నాటుకొని ఉన్న చెట్లను మరియు అడవులను నాశనం చేయకుండా కొత్త మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించుకొని మహానుభావులు సాధించినటువంటి స్వాతంత్ర్యాన్ని నవభారత నిర్మాణం వైపు తీసుకెళ్లాలని కోరారు. అంతేకాకుండా దేశభక్తి, క్రమశిక్షణలో భాగంగా మొక్కలను నాటాలని వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. తమకు పల్నాడు జిల్లా దిశ కమిటీ మెంబర్ గా ఇచ్చిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమంగా ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పచ్చని చెట్లు, గలగల పారే సెలయేర్లు, పచ్చని పంట పొలాలు ప్రకృతి మనకు ఇచ్చిన సంపదని ఈ సంపదను భావితరాల వారికి అందించి పర్యావరణాన్ని కాపాడి మహానుభావులు కలలుకన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులందరూ మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి మార్కెట్ యార్డ్ వరకు రోడ్డు కిరువైపులా వంద మొక్కలను నాటారు. కొన్ని రోజుల తర్వాత రాయవరం జంక్షన్ వరకు రోడ్డు కి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని గోవిందరెడ్డి తెలిపారు.

## ప్రశాంత్‌నగర్, కేపీహెచ్‌బీలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 15**

దేశభక్తి నినాదాలతో మార్మోగిన కూకట్‌పల్లి నియోజకవర్గం

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్‌నగర్ డివిజన్ మరియు కేపీహెచ్‌బీ డివిజన్‌లలో శుక్రవారం ఘనంగా తిరంగా ర్యాలీలు నిర్వహించారు. ప్రశాంత్‌నగర్ డివిజన్‌లో యాంజాల పద్మయ్య ఆధ్వర్యంలో, కేపీహెచ్‌బీ డివిజన్‌లో ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని




చేతబూని నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో ర్యాలీని విజయవంతం చేశారు. భారీ జాతీయ పతాకంతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ప్రతి ఇంటిలో దేశభక్తి స్ఫూర్తిని నింపడంతో పాటు, దేశం పట్ల మన బాధ్యతను గుర్తుచేసే గొప్ప కార్యక్రమం అని రాజేశ్వరరావు అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన కోరారు.

## ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ పరిచయ కార్యక్రమం రాణి గంజ్ డిపో

రేపు అనగా,, 15-08-2026, శనివారం రోజున ఉదయం.11:00 గంటలకి ఎంప్లాయిస్ యూనియన్ నూతన డిపో కమిటీ,, మన ప్రియతమ డిపో మేనేజర్ గారిని కలిసి పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. కావున డిపో కమిటీ సభ్యులు,మరియు ఎంప్లాయిస్ యూనియన్ ని ఆదరించే ప్రతి కార్మికుడు ఈ కార్యక్రమం లో పాల్గొనగలరని మనవి.. ఇట్లు ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ,, రాణిగంజ్ డిపో



## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న మాచర్లఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు14;**

మాచర్ల పట్టణంలో జరిగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో శుక్రవారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యాసంస్థలు, యువత, స్వచ్ఛంద సేవా సంస్థలు, అధికారులు, కూటమి పార్టీ శ్రేణుల సంయుక్త ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నుంచి మాచర్ల బస్టాండ్ వరకు భారీ జాతీయ జెండాతో ఊరేగింపుగా బయలుదేరి జై భారత్, భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్క్ సెంటర్లో జాతీయ పితా మహాత్మా గాంధీ విగ్రహానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందం రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్లో భారీ మానవహారంగా ఏర్పడి అందరితో ప్రతిజ్ఞ



చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, జూలకంటి తనయుడు గౌతమ్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, పల్నాడు జిల్లా పార్లమెంటు సెక్రెటరీ షేక్ జానీ భాష,టిడిపి సీనియర్ నాయకులు ఎనుముల కేశవరెడ్డి, వజ్రం నాయక్, పోలూరి నరసింహారావు, కంభంపాటి అనిల్ కుమార్, సూరె యలమంద, పలుకూటమి నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14, 2026:**

ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను డి.ఈ.ఈ., ఈ డబ్ల్యు ఐ డి సి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని



తెలిపారు. అభివృద్ధి పనులలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో పంట కుంట మార్కింగ్ పనులను పరిశీలించి నిబంధనల ప్రకారం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అనంతరం భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వంటశాల, పారిశుధ్యం, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు, గుత్తేదారును



ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన, వసతి, భోజనం నాణ్యత అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బేస్ లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, హాజరు పట్టికలు, నిర్వహణ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రజావాణి సమర్థవంతంగా నిర్వహించాలి,





**•మంచిర్యాల జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14, 2026:**

ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో ప్రజావాణి పర్యవేక్షకులు శ్రావణ్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, హెచ్ హెచ్ ఆర్ పి సుమన్ లతో కలిసి జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి, మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీ, ఫిర్యాదుల నమోదు, రసీదు జారీ, వివరాల నమోదు తదితర సాంకేతిక అంశాలపై సాంకేతిక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బీరం రెడ్డి నియామకం

**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ ఆగస్టు14**

కేంద్ర నాయకత్వానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ కి, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోన్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి కి.కడపజిల్లా సీనియర్ నాయకులకు ప్రతిఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో మన దేశం వేగంగా అభివృద్ధి చెందుతూ 'వికసిత భారత్ 2047' దిశగా పయనిస్తోంది. అదే స్ఫూర్తితో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బిజెపి సిద్ధాంతాలను, డబుల్ ఇంజన్ సర్కార్ సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు చేర్చడమే నా ప్రధాన లక్ష్యం గా పని చేస్తాను.నాకు అప్పగించిన ఈ బాధ్యతను నిబద్ధతతో, నిజాయితీతో అంకితభావంతో విజయవంతంగా నిర్వహిస్తానని, బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు ఎల్లప్పుడూ



BHEERAM SUBBAREDDY

కట్టుబడి, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, కూటమి నాయకులను సమన్వయం చేసుకుంటూ... రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తీయజేస్తున్నాను.

## హర్ ఘర్ కా తిరంగా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 14;**

మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో హర్ ఘర్ కా తిరంగా కార్యక్రమంలో భాగంగా మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మొక్కలు నాటారు. మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా కమిటీ వారి యొక్క ఆదేశాల మేరకు మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు మొక్కలను నాటినట్లు మాచర్ల మండల న్యాయశాఖ కమిటీ సభ్యులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దలు మాచర్ల జూనియర్ శ్రీనివాస్ కళ్యాణ్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ హాజరై ముందుగా లాయర్లతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలను నాటి ట్రీ గార్డ్స్ అమర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, లోకదాలత్ సభ్యులు మరియు సీనియర్ న్యాయవాది గౌస్ బాష, శ్రీనివాస్ రెడ్డి ఇంకా అనేక మంది లాయర్స్, ఆఫీస్ సిబ్బంది, శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులు పి.హరి బాబు, ఎం.పాపిరెడ్డి, మెట్టు రఘురామిరెడ్డి, వై .నాగ శంకర్ రెడ్డి, సత్యనారాయణ రాజు , సంగీత ఉపాధ్యాయులు షేక్ చిన లాల్ సాహెబ్ , రాజారావు, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రదాత చంద్రబాబు

**•మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ షఫీ నాయక్**

**అక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 14**

లక్కిరెడ్డిపల్లి పట్టణంలో రెండేళ్ల అభివృద్ధి ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్ఎండి సేఫినాయక్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర



రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్రంలో సంక్షేమ ప్రదాత చంద్రబాబు అని కొనియాడారు లక్కిరెడ్డిపల్లి ను మంత్రి సహకారంతో ఈ రెండేళ్లలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని ఆయన తెలిపారు ఇంకా మూడు సంవత్సరాలు ఉందని ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు..!

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి, ఆగష్టు 14:**

వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. అక్కడున్న మౌలిక వసతులు, భోజనశాల, తాగునీరు, పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. బోధనాపరమైన ఇబ్బందులను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల కొరతను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల నిర్మాణాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను సమీక్షించారు. ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.







# ముత్యాలపల్లి లో లారీ ఢీకొని వ్యక్తి మృతి

**కుటుంబంలో అలుముకున్న విషాదఛాయలు**
**కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నాయకర్**

మొగల్తూరు, ఆగస్టు 14
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం వారతిప్ప గ్రామానికి చెందిన దొంగ శ్రీను కుమారుడు దొంగ విఘ్నేష్ (24) గురువారం



రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు.
ముత్యాలపల్లి గ్రామం అవతార్ టీ సెంటర్ సమీపంలోని 216 వ జాతీయ రహదారిపై విఘ్నేష్ ప్రయాణిస్తున్న సమయంలో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు వెంటనే నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ విఘ్నేష్ మృతి చెందాడు.
విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకుని విఘ్నేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విఘ్నేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ శ్రేణులు కుటుంబానికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.

# గుడ్లవల్లేరులో సిమ్యులేటర్ డ్రైవింగ్ శిక్షణా కేంద్రం ప్రారంభం

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.
సుబ్రహ్మణ్యం. ఆగస్టు.14.

మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో రాజులపాటి రామమోహనరావు ఏర్పాటు చేసిన సిమ్యులేటర్ డ్రైవింగ్ శిక్షణా కేంద్రాన్ని గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామమోహనరావు మాట్లాడుతూ ఈ సిమ్యులేటర్ డ్రైవింగ్ తరగతుల ద్వారా కొత్తగా డ్రైవింగ్ నేర్చుకునే వారిలో డ్రైవింగ్ పట్ల భయం తొలగిపోతుందని, ట్రాఫిక్ రద్దీ, వాహనాల రొద వంటి పరిస్థితుల్లో గందరగోళం లేకుండా వాహనం నడిపే అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. అలాగే క్లచ్, గేర్, ఎస్కలేటర్, స్టీరింగ్, ఇండికేటర్, హెడ్లైట్, వైపర్లను ఎలా వినియోగించాలో, ఏ సమయంలో ఏం



చేయాలనేది నేర్చుకోవచ్చన్నారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్డుపైన ఏ ట్రాక్లో వాహనం నడపాలనే అంశం తెలుస్తుంది. ట్రాఫిక్ రద్దీ తీవ్రతకు అనుగుణంగా ట్రాక్లలో మార్పులు చోటు చేసుకుంటాయని కుడి, ఎడమ ఇండికేటర్స్ ఎలా విని యోగించాలో తెలుసుకోవచ్చని తెలిపారు. 'యు' టర్న్ తీసుకొనేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, ఘాట్రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో వాహనం నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపైన సిమ్యులేటర్లు అవగాహన కల్పిస్తాయన్నారు. వర్షాకాలం, మంచుకురిసే సమయాల్లో హెడ్లైట్లను తప్పనిసరిగా వేయాలి. అలాగే వైపర్ల కండీషన్ ముఖ్యం. ఇలాంటి చిన్న చిన్న జాగ్రత్తలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. సిమ్యులేటర్ శిక్షణ డ్రైవింగ్ పై ముడిపడిన ప్రతి అంశంపైన అవగాహన కల్పిస్తుందన్నారు. సిగ్నల్ పడిన సమయంలో ఎంత దూరంలో వాహనం నిలపాలి. పార్కింగ్ సమయంలో ఎలాంటి మెళకువలు పాటించాలి అనేవి క్షుణ్ణంగా నేర్చుకోవచ్చని తెలియజేశారు. ఈ వర్చువల్ డ్రైవింగ్ ప్రక్రియలో ఎస్ఐ సత్యనారాయణ స్వయంగా పాల్గొని రామమోహనరావు ను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రం ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు ట్రాఫిక్ పై అలాగే రోడ్డు ప్రమాదాలపై పూర్తి అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ కానుకలు ప్రకటించిన 'బిఎస్ఎన్ఎల్

**24రోజుల వాలిడిటీతో రూ 1కే సిమ్, రోజుకి 100 ఎస్ఎంఎస్ లు, 1జిబి డేటా, అపరిమిత కాల్స్,**
**రూ 2399 ప్లాన్ కి అదనంగా 47రోజులతో 412రోజుల వాలిడిటీ**
**బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు టాంగో యాప్ తో అన్ని ఛానల్స్,వెబ్ సిరీస్ , కంటెంట్ సర్వీసెస్**
**జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస రావు**

నెల్లూరు, ఆగస్టు 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భారత్ సంచార నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) కానుకలను ప్రకటించిందని జనరల్ మేనేజర్ వీ. శ్రీనివాస రావు చెప్పారు. ఈనెల 12వ తేదీ నుండి ఈ ఆఫర్లు మొదలయ్యాయని ఆయన తెలిపారు. ఫ్రీడమ్ ప్లాన్ కింద కేవలం ఒక్క



రూపాయితో 'బిఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకుని, 24రోజుల వాలిడిటీతో రోజుకి 100 ఎస్ ఎం ఎస్ లు, 1జిబి డేటా, అపరిమిత కాల్స్ పొందవచ్చని అయన చెప్పారు. ఈ ఆఫర్ సెప్టెంబర్ 12వరకు ఉంటుదన్నారు. స్థానిక జనరల్ మేనేజర్ కర్యాలయములోని కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రూ 2399 ప్లాన్ ఇప్పటివరకు 365రోజుల వాలిడిటీ ఇస్తుండగా, అదనంగా 47 రోజుల వాలిడిటీతో మొత్తం 412 రోజుల వాలిడిటీ ఇస్తున్నామని చెప్పారు.
అలాగే బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు టాంగో యాప్ ద్వారా అన్ని లైవ్ ఛానల్స్, మ్యూజిక్, కంటెంట్ సేవలు , వెబ్ సిరీస్ ఉచితంగా అందిస్తున్నట్లు జనరల్ మేనేజర్ చెప్పారు. ఫైబర్ ప్లాన్స్ కూడా మంచి అఫర్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ 499 ప్లాన్ లో రూ 100 తగ్గింపుతో అందిస్తున్నామని, ఇనిస్టిలేషన్ మరియు బండిల్ స్కీము లో మోడెమ్ కూడా ఉచితంగా ఇస్తున్నామని, అక్టోబర్ 30వ తేదీ వరకు ఈ ఆఫర్ ఉంటుందని ఆయన తెలిపారు. భారత్ ఫైబర్ సూపర్ ప్లస్ ఓటిటి ప్లాన్ ఆరుమాసాలకు రూ 1199 ఉండగా ఇప్పుడు రూ 1111లేక్ అందిస్తున్నట్లు, ఈ ఆఫర్ సెప్టెంబరు 30వరకు ఉంటుందని ఆయన చెప్పారు.
అదనపు టవర్స్ ఏర్పాటు
టవర్ల సంఖ్యను 321నుంచి 354కి పెంచామని చెబుతూ వచ్చే మార్చ్ నాటికి వీటిని అదనంగా 112కి పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.ఎక్కడా సిగ్నల్ లేని మారుమూల ప్రాంతాలకు కూడా సేవలు విస్తరించబోతున్నామని తెలిపారు. నెల్లూరు జిల్లా పరిధిలోని వినియోగదారులకు ఎప్పటికప్పుడు బిఎస్ఎన్ఎల్ సేవలను మరింత సౌకర్యవంతంగా అందించడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని ఆయన కోరుతూ, అందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఏజీఎం.శ్రీనివాస రావు మార్కెటింగ్ ఎస్ డి ఈ. సిహెచ్ వర ప్రసాద్ , జె టి ఓలు బేబీ , శుభశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మొగల్తూరులో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

మొగల్తూరు ఆగస్టు 14
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొగల్తూరు హై స్కూల్ గ్రౌండ్ లో ప్రత్యేక అధికారి త్రిశూలపాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు





మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న కాలుష్య నివారణకు ప్రత్యేక అధికారి ద్వారా పచ్చదనాన్ని పెంచే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. నాటిన మొక్కలను నిరంతరం సంరక్షించి, వాటి ఎదుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది కలిసి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా డోకిపర్రులో తొలి శ్రావణ శుక్రవార విశేష పూజలు...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.
సుబ్రహ్మణ్యం. ఆగస్టు.14.

శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ తదితర విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి పంచామృతాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీరు తదితర ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ పుష్పాలతో



అలంకరించి ప్రత్యేక అర్చనలు, నైవేద్యాలు సమర్పించారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం కావడంతో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక



కుంకుమ పూజ నిర్వహించారు. కుంకుమ పూజలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. స్వామివారి అభిషేకం, ప్రత్యేక పూజలను దర్శించిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణ మాసంలో ప్రతి శుక్రవారం విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు.

# కిలో మీటరు పొడవైన జాతీయ జెండా ప్రదర్శన...






జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.
సుబ్రహ్మణ్యం. ఆగస్టు.14.

**విద్యార్థులచే దేశభక్తి చాటేలా హర్ ఘర్ తిరంగా...**

తిరంగా ప్రతి ఇంట రెపరెపలాడే విధంగా దేశభక్తి ప్రతి హృదయంలో వెల్లివిరియాలనే నినాదంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులచే ఒక కిలోమీటర్ పొడవు గల జాతీయ జెండాను చేతబట్టి శుక్రవారం ర్యాలీని నిర్వహించారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణం త్యాగం చేసిన మహనీయులను, స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుంటూ జాతీయ జెండాపై గౌరవాన్ని, దేశభక్తిని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ్ కుమార్ తెలిపారు. హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రతి పౌరుడు ముఖ్యంగా ప్రతి విద్యార్థి తన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ ఐక్యత, సమగ్రత, దేశభక్తి భావాలను చాటాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రగతికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుర్రా కరుణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి రవీంద్రబాబు, డిప్యూటీ అడ్మినిస్ట్రేటర్ డి సురేంద్ర బాబు, పి జి సి ఆర్ డి డైరెక్టర్ డాక్టర్ జి వి ఎన్ ఎస్ ఆర్ వి ప్రసాద్, అకాడమిక్ స్ట్రెంగ్ధనింగ్ అండ్ అడ్వానట?స్మంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం కామరాజు, మెంటర్స్ వివిధ విభాగాధిపతులు, ఎన్ సి సి ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి నవీన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఎం శివశంకర్, సిహెచ్ శ్రీనివాసరావు పి ఆర్ ఓ, ఆఫీస్ సూపరింటెండెంట్ జి సోమరాజు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొని సార్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన హరికృష్ణ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్
ఆగష్టు 14

మండలంలోని బీ యర్రగుడి గ్రామం బిఏ నాగిరెడ్డి పల్లెకు చెందిన అవివాహితుడు హరికృష్ణ (25)అనే వ్యక్తి గురువారం రాత్రి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల మేరకు రాయచోటి వేంపల్లి మార్గమధ్యంలోని దాసిరెడ్డి మిట్ట సమీపంలో బిఏ నాగిరెడ్డిపల్లి కి చెందిన జడ్పీఎన్ఎఫ్ ఉద్యోగి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని కాలిపోతున్న తరుణంలో అటువైపు వెళుతున్న వాహనదారులు, స్థానికులు గమనించి 108 కు సమాచారం అందించి హుటాహుటిన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. హరికృష్ణ రామాపురం మండలం కల్పనాయన్ చెరువు పరిధిలో జడ్పీఎన్ఎఫ్ ఎఫ్ఎంటిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ



మేరకు మెరుగైన వైద్యం కొరకు కడప రిమ్స్ లో తల్లిదండ్రులు బంధువులు చేర్చి వైద్యం అందించారు అని డాక్టర్స్ 70'/.మేర శరీరం కాలిపోవడం తో బ్రతకడం కష్టం అని తెలియజేసారని చికిత్స పొందుతూ శుక్రవారం 2.30 ప్రాంతంలో తుదిశ్వాస వదిలాడని అతని తల్లి దండ్రులు తెలిపారు ఆత్మ హత్య చేసుకోనేంత పిరికివాడు మావాడు కాదు అని మా కొడుకు అర్ధాంతంగా చనిపోవడం చాలా బాధగా వుంది అని తెలిపారు ఈ మేరకు లక్కిరెడ్డిపల్లె పోలీసులు విచారణ చేపట్టారని తెలియజేసారు

# రాయచోటిలో అంతర్‌జిల్లా బైక్ దొంగల అరెస్ట్

రాయచోటి జనసముద్రం న్యూస్
ఆగష్టు 14

అన్నమయ్య జిల్లా రాయచోటి అర్బన్ పోలీసులు అంతర్‌జిల్లా బైక్ దొంగల ముఠాకు చెక్ పెట్టారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 7 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు డిఎస్పీ కృష్ణ మోహన్ మీడియా సమావేశం నిర్వహించారు. మావిళ్ల వీరారెడ్డి, కోటకొండ ఆంజనేయులు కలిసి అన్నమయ్య, అనంతపురం, కడప జిల్లాల్లో వరుసగా ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు మావిళ్ల వీరారెడ్డిపై గతంలోనే 31 బైక్ దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.ఆరు నెలల క్రితం జైలు నుంచి విడుదలైన వీరారెడ్డి.. అనంతరం కోటకొండ ఆంజనేయులతో కలిసి మళ్లీ బైక్ చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి చోరీ చేసిన 7 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.రాయచోటి



అర్బన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ కృష్ణమోహన్ మీడియా సమావేశం నిర్వహించి నిందితులను, స్వాధీనం చేసుకున్న బైక్‌లను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు.నిందితులను పట్టుకోవడంలో అర్బన్ సీఐ వెంకట చలపతి, ఎస్ఐలు విష్ణువర్ధన్, అబ్దుల్ జహీర్ కీలక పాత్ర పోషించినట్లు డీఎస్పీ తెలిపారు. అలాగే దర్యాప్తులో చురుకుగా వ్యవహరించిన పోలీసు సిబ్బంది మల్లికార్జున, బాబ్జి, శివరాజేంద్ర, సురేంద్రను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్లు వెల్లడించారు.అంతర్‌జిల్లా బైక్ దొంగతనాల కేసును చాకచక్యంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన రాయచోటి అర్బన్ పోలీసులు

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు..!

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
వెల్దుర్తి, ఆగష్టు 14:

వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. అక్కడున్న మౌలిక వసతులు, భోజనశాల, తాగునీరు, పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. బోధనాపరమైన ఇబ్బందులను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల కొరతను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల నిర్మాణాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను సమీక్షించారు. ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.

# గేదెలను తప్పించబోయి వరి పొలంలోకి దూసుకెళ్లిన కారు

జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట

మండలంలోని మూడో కిలోమీటర్ రాయి సమీపంలో గేదలు అడ్డు రావడంతో వాటిని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు సైడ్ మార్జిన్ సరిగ్గా లేకపోవడంతో కారు పక్కన ఉన్న వరి పొలంలోకి దూసుకెళ్లిందని కారు యజమాని కొల్లు బాల చందు. తెలిపారు ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణహాని జరగలేదు.



రోడ్డు మార్జిన్ ను సరిచేసి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# మల్కాజ్‌గిరి ఎంఎంసీ (వీవీజ) కన్వర్జెన్స్ సమావేశంలో పాల్గొన్న టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నేడు (14-08-2026) ఉదయం 11:30 గంటలకు నిర్వహించిన ఎంఎంసీ (వీవీజ-నవజూభూబీఎవత్‌భ్రీ జశీశీతీఙఅఅథ్‌శీఅ) కన్వర్జెన్స్ సమావేశంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్, జాయింట్ కమిషనర్ సంచిత్, ఐఏఎస్, డీసీపీ ట్రాఫిక్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్‌తో పాటు వాటర్ వర్క్స్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ శాఖ, హైడ్రా మరియు ఇతర విభాగాల అధికారులు హాజరయ్యారు. సమావేశంలో వర్షాకాల అత్యవసర పరిస్థితులకు ముందస్తు సన్నద్ధత, ప్రజా సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం, అత్యవసర సమయాల్లో సంయుక్త చర్యలు, పండుగల సమయంలో ప్రజలకు అంతరాయం లేకుండా సేవలందించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విద్యుత్ స్తంభాల మార్పిడి, ట్రాన్స్‌ఫార్మర్ల షిఫ్టింగ్, లైన్ షిఫ్టింగ్ వంటి పనులను దశలవారీగా చేపడితే ప్రజలకు విద్యుత్ అంతరాయం తగ్గుతుందని సూచించారు. ఒకేసారి భారీ స్థాయిలో పనులు చేపట్టడం వల్ల వినియోగదారులకు అసౌకర్యం కలగవచ్చని, అందువల్ల ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి విడతల వారీగా పనులు చేపట్టేందుకు టీజీఎస్పీడీసీఎల్ సిద్ధంగా ఉందని తెలిపారు. ట్రాఫిక్ శాఖ ప్రతిపాదించిన 21 కీలక




జంక్షన్ల అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణ చర్యల అమలుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కేబుళ్లను గుర్తించి వచ్చే పది రోజులలో అవసరమైన షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఎండీ ఆదేశించారు. అలాగే ఆగస్టు 30వ తేదీలోపు రహదారుల మధ్యలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వినియోగంలో లేని విద్యుత్ స్తంభాలు, ఇతర అనవసర నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వినాయక చవితి, ఇతర పండుగల సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా పోలీస్, మున్సిపల్, హైడ్రా ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమంపై స్పందిస్తూ, విద్యుత్ లైన్లకు ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను టీజీఎస్పీడీసీఎల్ బృందాలు నిరంతరం తొలగిస్తున్నాయని చెప్పారు. తొలగించిన కొమ్మలను రెండు నుంచి మూడు రోజులలోపు తరలించే చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే మున్సిపల్ శాఖ సహకారంతో వాటి తరలింపు చేపట్టేందుకు టీజీఎస్పీడీసీఎల్ సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే తొలగించిన కొమ్మలను బయో-చిప్పింగ్ (దీఅశీ-జప్తుఙఙజూఙఙఅన్త) చేసి నర్సరీలలో వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాలు, పాత సామగ్రి తొలగింపు అనంతరం వాటిని నిల్వ చేయడానికి తగిన స్థలాలను మున్సిపల్ శాఖ గుర్తించాలని సీఎండీ కోరారు. చెట్ల కొమ్మల డంపింగ్ కోసం కూడా మున్సిపల్ శాఖ ప్రత్యేక స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి బి. సుమతి మాట్లాడుతూ, ప్రజల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లలో విద్యుత్ శాఖతో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సమన్వయం చేసుకుంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖలు కలిసి పనిచేయడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సమన్వయ సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో ప్రతి నెలా ఇటువంటి సమావేశాలు నిర్వహించడం ద్వారా శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. సమావేశం ముగింపులో అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన నాణ్యమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు. టీజీఎస్పీడీసీఎల్ తరఫున సీఈ (మేడ్చల్-మల్కాజ్‌గిరి) రమేష్ పి.వి., సీఈ (ఆర్‌ఆర్ జోన్)పాండ్యా నాయక్, ఎస్ఈ (హబ్సిగూడ) వెంకన్న పి., ఎస్ఈ (సికింద్రాబాద్) గోపాలయ్య, ఎస్ఈ (సరూర్‌నగర్) లక్ష్మీనారాయణ నాయక్, డీఈ (ఆపరేషన్) సైనిక్‌పురి అన్వర్ పాషా, ఏడీఈ (కమ్మర్షియల్) ఎ. నరహరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ లు ప్రారంభం

**కొత్తగూడెంలోని సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సంస్థకు సంబంధించిన భవనాలపై ఏర్పాటు చేసిన 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ లను ప్రారంభించిన సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి**

కొత్తగూడెంలోని సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సంస్థకు సంబంధించిన భవనాలపై ఏర్పాటు చేసిన 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ లను సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి తేదీ: 14.08.2026, శుక్రవారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించి గ్రిడ్ కు అనుసంధానం చేశారు. ఈ సంధర్భమున్గా ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్ల



...గా గుర్తింపు ఉంది. కానీ నేడు మనం చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్ విద్యుత్ రంగంలోనూ, సోలార్ విద్యుత్ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోంది అని, సింగరేణి సంస్థ పర్యావరణహిత చర్యగా బొగ్గు ఉత్పత్తి థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో పాటు సింగరేణి వ్యాప్తముగా ఖాళీగా ఉన్న అన్ని ప్రదేశాల్లో ఇప్పటివరకు 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకున్నాం అని, భారత ప్రభుత్వ మరియు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలమేరకు దేశ రాష్ట్ర ఇంధన అవసరాలకు అనుగుణముగా మరిన్ని సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సింగరేణి సంస్థలో ని భవనాలపై సోలార్ రూఫ్ టాప్ నుండి ఏర్పాటు చేసుకుంటున్నామని, అందులో భాగం గా ఈ రోజు కార్పొరేట్ పరిధిలోని సింగరేణి సంస్థకు సంబంధించిన భవనాలపై ఏర్పాటు చేసుకున్న 1.23 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్లను ప్రారంభించుకోవటం చాలా సంతోషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి గారితో పాటు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఇఅండ్ఎం) ఎం. తిరుమలరావు, జీఎం (కోఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్, జీఎం (సిపిఐపి) ఎ. మనోహర్, జీఎం (ఈఅండ్ఎం) వర్క్ షాప్ & ఎనర్జీ మేనేజ్మెంట్) కె. శ్రీనివాసులు, గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు,ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బలోచిస్తాన్ హోంమంత్రి కాన్వాయ్‌పై దాడి: భద్రతా సిబ్బంది మృతి

బలోచిస్తాన్ హోంమంత్రి మీర్ జియావుల్లా కాన్వాయ్‌పై దాడి జరిగింది. దుండగులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మృతిచెందగా.. ఆరుగురు గాయాలపాలయ్యారు. హోం మంత్రి సురక్షితంగా బయటపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మీర్ జియావుల్లా ( కలత్ ప్రాంతం నుంచి క్వెట్టాకు వెళ్తుండగా.. ఖద్కోచా గోరు ప్రాంతంలో కొందరు సాయుధ దుండగులు ఆయన కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. పాక్ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ కాల్పుల్లో కాన్వాయ్‌లోని పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ



దాడులకు ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటన చేయలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని స్థానిక పోలీసులు వెల్లడించారు. నిందితుల కోసం గాలిస్తున్నామని.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడి వెనుక బలోచ్ లిబరేషన్ ఆర్మీ హస్తం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తమకు స్వయంప్రతిపత్తి కల్పించాలని, తమ ప్రాంతంలోని సహజవనరులపై తమకే నియంత్రణ ఉండాలని బలోచిస్తాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాద గ్రూపు బీఎల్ఏ దశాబ్దాలుగా డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో తరచూ సైనిక, పారామిలిటరీ, ఇతర ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతోంది. దీనిని పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

# చైనాకు భారత్ సాయం చేస్తోంది: అమెరికా ఆరోపణలు

తమ సుంకాలను తప్పించుకోవడానికి చైనాకు భారత్ సహాయం చేస్తోందని అమెరికా () ఆరోపించింది. ఇందుకు షాడో నెట్‌వర్క్ ఉపయోగపడుతోందని పేర్కొంది. ఆ నెట్‌వర్క్‌లో భారత్ సహా 40 దేశాలు ఉన్నాయని వివరించింది. 'ది గ్రేట్ ట్రాన్స్‌షిప్‌మెంట్ స్కామ్' పేరిట విడుదలైన నివేదికలో అగ్రరాజ్యం ఈ ఆరోపణలు చేసింది. దానిని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (వాణిజ్య సలహాదారు పీటర్ నవారో విడుదల చేశారు. అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నాయని భావించిన దేశాలపై అమెరికా సెక్షన్ 301 పేరిట టారిఫ్‌లను విధిస్తుంటుంది. 2018లో చైనాపై ఆ సెక్షన్ కింద ఆంక్షలు పెట్టింది. అప్పటి నుంచి చైనాకు అక్రమ సరుకు రవాణా పెరిగిందని ఆ నివేదిక వెల్లడించింది. దాని విలువ 303 బిలియన్



డాలర్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. రీలేబులింగ్, రీప్యాకేజింగ్, రవాణా మార్గాన్ని మార్చడం కోసం చైనా వస్తువులను ఇతర దేశాల మీదుగా పంపుతుంటారు. కార్మికులకు చెల్లించే వ్యయాలు తక్కువగా ఉన్న దేశాలు, కస్టమ్స్ పర్యవేక్షణ పెద్దగా లేని, అమెరికా మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు అనుకూలంగా ఉండే దేశాల ద్వారా చైనా తయారీదారులు వస్తువులను తరలిస్తుంటారు. అలా వచ్చిన వస్తువులు చైనావే అయినప్పటికీ.. చూడటానికి మాత్రం వేరే దేశానివిగా అనిపిస్తాయి. దానిని ఉద్దేశించే ఈ రిపోర్ట్ పేర్కొంది. తయారైన దేశం నుంచి గాకుండా వేరే దేశం మీదుగా అమెరికాకు చేరే వస్తువులను గుర్తించేందుకు 'డిటెక్టివ్ బోర్డర్' పేరిట ఒక ఏఐ టూల్‌ను తీసుకువచ్చేందుకు అగ్రరాజ్యం ప్రయత్నాలు చేస్తోంది. షిప్‌మెంట్ రికార్డులు, రూటింగ్ హిస్టరీ, ఓనర్‌షిప్ లింక్స్ వంటి వాటిని పరిగణనలోకి తీసుకొని ఆ టూల్ వాటిని గుర్తించనుంది.

# భారత్‌కు రానున్న ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్‌లో ఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరు కానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ భారత్ అధ్యక్షతన జరిగే అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్టోబర్ 2024లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఇరాన్ (అధ్యక్షుడు భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ అంశాలపై



చర్చించారు. గతేడాది బ్రెజిల్ వేదికగా ఈ సదస్సు జరగగా.. అనంతరం ఈ ఏడాది అధ్యక్ష బాధ్యతలను భారత్ స్వీకరించింది. బ్రిక్స్ కూటమిలో 2024లో ఇరాన్‌తోపాటు ఈజిప్టు, ఇథియోపియా, యూఏఈ దేశాలు చేరాయి. గతేదాది ఇండోనేసియా కూడా ఇందులో చేరింది. దీంతో ప్రస్తుతం పూర్తిస్థాయి సభ్యదేశాల సంఖ్య 11కు చేరింది. ఇదిలా ఉంటే, రెండు నెలల క్రితం ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ భారత్‌కు వచ్చిన సంగతి తెలిసిందే.

# శ్రీ గంగానమ్మకు రూ.2.5లక్షల వెండి ఆభరణాల బహూకరణ...



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.14.

మండల కేంద్రంలోని శ్రీ గంగానమ్మ అమ్మవారికి లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ ముప్పిరిశెట్టి ఉమాశంకర్, లక్ష్మీ రాజరాజేశ్వరి దంపతులు రూ. 2.5లక్షల విలువైన వెండి ఆభరణాలు బహూకరించారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి కిరీటం, కళ్లు, చెవి జూకాలు, బొట్టు బిళ్ల 3/4కిలో బరువు కలిగిన వెండి ఆభరణాలను సమర్పించారు.

# ఓటర్ల పత్రాల అందజేత...



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.14.

అనామలీస్ ఓటర్లు తమ పత్రాలను ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్‌కు అందజేశారు. శుక్రవారం అనామలీస్‌కు సంబంధించిన ధృవ పత్రాలను కొతవరంలో ఓటర్ల నుంచి ఆయన అందుకున్నారు. మండల పరిధిలో గుర్తించిన మొత్తం 3,204 అనామలీస్‌ను ఓటర్ల నుంచి ధృవపత్రాలను అందుకునే కార్యక్రమం మరికొన్ని రోజులు కొనసాగుతుందని చెప్పారు. బుధవారం నుంచి నోటీసులు జారీ చేసి, హియరింగ్ ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనామలీస్‌కు సంబంధించి సంబంధిత వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా విచారణ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు.

# "హర్ ఘర్ కా తిరంగ్" కార్యక్రమంలో పాల్గొన్న కొమెర దుర్గారావు




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 14;

మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు కూడలి లోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం జరిగిన "హర్ ఘర్ కా తిరంగ్" కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్, క్లస్టర్ 3 మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నర్సింహులు నాంపల్లి గాంధీనగర్ రోడ్‌లోని గృహకల్ప ప్రాంతంలో దెబ్బతిన్న ఎల్‌టీ బాక్సులను తనిఖీ చేశారు. నేలపై ప్రమాదకర స్థితిలో పడి ఉన్న దెబ్బతిన్న ఎల్‌టీ బాక్సులను పరిశీలించిన డైరెక్టర్ (ఆపరేషన్స్) అవి సాధారణ ప్రజలకు తీవ్ర ప్రమాదం కలిగించే అవకాశముందని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా తక్షణమే వాటిని భద్రపరచి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని లేదా కొత్త బాక్సులతో భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సంబంధిత మౌలిక సదుపాయాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సురక్షితమైన నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడం టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని డాక్టర్ ఎన్. నర్సింహులు తెలిపారు. ఈ తనిఖీలో ఎస్ఈ/ఆపరేషన్స్ హైదరాబాద్ సెంట్రల్ సముద్రాల రమేష్, డీఈ/ఆపరేషన్స్ సైఫాబాద్ గుగులోత్ గోపి, ఏడీఈ/ఆపరేషన్స్ హైదర్‌గూడా దేవసోత్ రాజు, ఏఈ/ఆపరేషన్స్ అబిడ్స్ వేద సిబ్బంది పాల్గొన్నారు.

# జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా బోనాల వేడుకలు

జలమండలి ప్రధాన కార్యాలయం ఖైరతాబాద్‌లో శుక్రవారం బోనాల సందడి నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన బోనాల వేడుకల్లో జలమండలి ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్ల మధ్య పోతురాజు నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజు విన్యాసాలతో కార్యాలయ ప్రాంగణం బోనాల సందడితో మార్మోగింది. ఈ సందర్భంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. జలమండలి ఉద్యోగులు, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, హైదరాబాద్ మహానగర ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.

# దేశ నిర్మాణంలో భాగస్వాములుగా విద్యార్థులు




జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 14

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని "దేశ నిర్మాణంలో భాగస్వాములు" అనే అంశంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మర్రిపాలెంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ ఆధ్వర్యంలో ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు విద్యార్థులు, అధ్యాపకులు వివిధ అవగాహన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ఇందులో భాగంగా కళాశాల పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి, గ్రామ ప్రజలకు పరిశుభ్రత, పరిసరాల పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు పరిశుభ్రతను పాటించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, సమాజంలో అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర, దేశభక్తి, సామాజిక బాధ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషించాలని, బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కళాశాల అధ్యాపకులు సూచించారు.

ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ డాక్టర్ వై. వెంకటలక్ష్మి, కో-కోఆర్డినేటర్ డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవం.. మహిళలకు భద్రతే నిజమైన స్వేచ్ఛ



**- మొగల్తూరు డిప్యూటీ తహసిల్దార్ , దువ్వూరి సుగుణ సంధ్య**

మొగల్తూరు ఆగస్టు 14 జనసముద్రం ప్రతినిధి

దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న వేళ.. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హింస, వేధింపులకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది. అని మొగల్తూరు డిప్యూటీ తహసిల్దార్ దువ్వూరి సుగుణ సంధ్య అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం అంటే కేవలం దేశానికి స్వేచ్ఛ రావడం మాత్రమే కాదు.. ప్రతి మహిళ భయంలేకుండా, గౌరవంగా, స్వేచ్ఛగా జీవించగలగడం కూడా.

ఇకపై మహిళలపై ఎలాంటి దాడులు, వేధింపులు, వివక్షకు తావులేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. ఇంటి నుంచి సమాజం వరకు మహిళల పట్ల గౌరవం, సమానత్వం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఒక కొత్త ఆలోచనతో ప్రారంభిద్దాం. మహిళలపై హింసకు వ్యతిరేకంగా నిలుద్దాం.. అఘాయిత్యాలను చూసీచూడనట్లు కాకుండా ప్రశ్నిద్దాం.. బాధితులకు అండగా నిలుద్దాం. "మహిళ భయపడకుండా బయటకు వెళ్లగలిగిన రోజే నిజమైన స్వాతంత్ర్యం.. ఆమెకు గౌరవం, భద్రత లభించినప్పుడే స్వేచ్ఛకు సంపూర్ణ అర్థం." అని మొగల్తూరు డిప్యూటీ తహసీల్దార్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పలు విషయాలను గుర్తు చేసుకున్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం నుంచి మహిళల భద్రత, గౌరవం కోసం ప్రతి ఒక్కరూ కొత్త సంకల్పంతో ముందుకు సాగాలని కోరుకుందాం. దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఆమె తెలిపారు.

# ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి: ఎంపీడీవో సంకీర్త్.

## - తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమానికి పిలుపు.



జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 14.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పినపాక ఎంపీడీవో సంకీర్త్ పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన మొక్కలు నాటండి..

పచ్చదనాన్ని పెంచండి అనే నినాదంతో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పినపాక మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆగస్టు 15వ తేదీన నిర్వహించనున్న మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా పర్యావరణ పరిరక్షణకు నాంది పలికేలా నిర్వహించాలని రైసింగ్ తెలంగాణ పిలుపునిచ్చిందన్నారు.గ్రామాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటి భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.

# కీసరలో నూతన గ్రంధాలయం భవనం నిర్మాణం పూర్తి.



కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :

కీసర డివిజన్ -1 పరిధి లోని కీసర గ్రామం లో నూతనంగా గ్రంధాలయం భవనం నిర్మాణం పూర్తి అయినది. రేపు అనగా 15-08-2026 ఉదయం 9 గంటలకు జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమం కలదు. మరియు ఈ నెల ఆఖరిలోపు మన ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు చే ప్రారంభోత్సవం చేయుటకు సన్నాహాలు జరుతున్నాయనీ గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమం లో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు రామిడి స్వప్న విజయ్ రెడ్డి ,రైతు సంగం అధ్యక్షులు కృష్ణా రెడ్డి ,కేశరాగుట్ట చైర్మన్ తాతకం వెంకటేష్ ,గ్రామశాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్ ,మాజీ ఎంపిటీసి జంగయ్య యాదవ్ ,ట్రస్ట్ బోర్డు మెంబెర్ రాజు యాదవ్ ,మాజీ ఉప్పసర్పంచ్ లక్ష్మణ్ శర్మ ,సీనియర్ నాయకులు మచ్చని పెద్ద జంగయ్య ,ముద్దం మల్లేష్ యాదవ్ ,గుర్రం లక్మారెడ్డి ,తాతకం నారాయణ శర్మ ,బాను శర్మ అబిలాష్ శర్మ ,కె.నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ



జనసముద్రం న్యూస్ అమడగూరు 14/08/2026

అమడగూరు మండలం ఎంపీడీవో శకుంతల ఎంఈఓ జిలాన్ భాష హెచ్ ఎం రమణారెడ్డి కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీ నరసింహ వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు అధికారులు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదగాలని ఆకాంక్షించారు శుక్రవారం భారతదేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఇంటికీ, ప్రతి మనసుకీ తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో అధికారులు ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆమడగూరు ర్యాలీతో బస్టాండ్ గ్రౌండ్ సర్కిల్ వరకు నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీలో ఉన్నత అధికారులందరూ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో కలసి జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చేతుల్లోనే భారత్ భవిష్యత్తు ఉంటుందని అన్నారు అమరవీరుల త్యాగాలు వృథా కాకూడదని ప్రపంచానికి నాయకత్వం వహించే విధంగా భారత్‌ను నిర్మిద్దాంఅని తెలిపారు బానిస సంకెళ్లను తెంచుకున్న భారత్ విశ్వశక్తిగా ఎదగాలని కోరారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు

ర్యాలీని విజయవంతం చేసిన అన్ని పాఠశాలలవిద్యార్థులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల ఎంఈ వజ్రం భాష కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మి నరసింహ హెచ్ఎం రమణారెడ్డి ఉపాధ్యాయులు అగ్రికల్చర్ ఏవో డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి వెంకటరమణాచారి ఐకెపి భారతి అంగన్వాడి సిబ్బంది ఐ కెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆడాకుల భూములను వెబ్ లైన్లో నమోదుపై ఎమ్మార్వో ని వివరాలు అడిగిన అడ్వకేట్ గోవర్ధన్

## 1/70 ఉల్లంఘన జరిగినట్లు తేలితే క్రిమినల్ కేసులకు వెనుకాడము

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 14

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం ఆడాకుల పంచాయతీలో 36 మంది గిరిజనేతర భూములను వెబ్ లైన్లో నమోదు చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు అడ్వకేట్ గోవర్ధన్ గిరి ఆదివాసి సభ్య సంఘాల తరపున కొయ్యూరు తాసిల్దార్ ప్రసాద్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎమ్మార్వో వివరణ ఇస్తూ కొన్ని సర్వే నెంబర్లు మాత్రమే నమోదు అయ్యాయని గిరిజనేతర్ల పేర్లు ఎవరివి నమోదు కాలేదని,మా దగ్గర ఉన్నటువంటి సమాచారం రెండు మూడు రోజులలో అందజేస్తామని



తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ గోవర్ధన గిరి మాట్లాడుతూ ఐదో షెడ్యూల్ భూభాగంలో సర్వహక్కులు గిరిజనులకు తప్ప గిరిజనేతరులకు ఏ విధమైన హక్కు లేదని చట్టంలో స్పష్టంగా ఉందని,1/70 ఉల్లంఘన జరిగినట్లు రుజువైతే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టడానికి వెనుకాడబోమని తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఆదివాసి జేఏసీ అధ్యక్షులు అశోక్ లాల్,పీసా కమిటీ మండల అధ్యక్షులు దేపూరి రాజు, ప్రకాష్, మరియు బాలల హక్కుల సంరక్షణ జిల్లా కన్వీనర్ రీమెల గంగాధర్,ఇంగువ కుమార్ రాజా,తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధిత రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలి

## సీఎం పరకాల పర్యటనలో పంట నష్టపరిహారంపై స్పష్టత ఇవ్వాలి : హింగే భాస్కర్



ఎల్కతుర్తి, ఆగస్టు 14 (జనసముద్రం)

మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన ఉమ్మడి హనుమకొండ, కరీంనగర్ జిల్లాల రైతులందరికీ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ డిమాండ్ చేశారు.

శుక్రవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మొంథా తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని, సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి అండగా నిలవాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాలకు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంట నష్టపరిహారం అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని హింగే భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికే నిర్వహించిన పంట నష్టం సర్వే వివరాలను సమీక్షించి, అర్హులైన ప్రతి రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పంట నష్టం సర్వేలో అర్హులైన రైతుల పేర్లు నమోదు కాకపోతే మరోసారి అవకాశం కల్పించాలని, ఎలాంటి వివక్షకు తావులేకుండా నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని అన్నారు.పరిహారం ఎప్పుడు విడుదల చేస్తారనే అంశంపై సీఎం పరకాల పర్యటనలో స్పష్టమైన తేదీని ప్రకటించాలని కోరారు.

ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి మొంథా తుఫాన్ నష్టపరిహారాన్ని ఇక ఆలస్యం చేయకుండా రైతుల ఖాతాల్లో జమ చేయాలని హింగే భాస్కర్ అన్నారు. రైతులకు కేవలం హామీలు కాకుండా తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం రైతుల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా సలహాదారుడు సోకినే సుధాకర్‌రావు, జిల్లా కార్యదర్శి అంబిర్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కొప్పు తిరుపతి, నాయకులు భాషవేన కుమార్, రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రమాదకర పురుగు మందులపై రైతులకు అవగాహన

## పురుగు మందుల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి: బీసీఐ ప్రతినిధి వంగ రఘు

ఎల్కతుర్తి, ఆగస్టు 14:(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథపూర్ గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ - బీసీఐ నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అత్యంత ప్రమాదకరమైన పురుగుమందుల వినియోగం, పురుగుమందుల మిశ్రమం, వ్యక్తిగత రక్షణ పరికరాల ప్రాధాన్యతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**ఈ సందర్భంగా బీసీఐ ప్రతినిధి వంగ రఘు మాట్లాడుతూ** అత్యంత ప్రమాదకరమైన పురుగుమందుల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, పర్యావరణంపై పడే ప్రతికూల ప్రభావాలను రైతులకు వివరించారు.

పురుగు మందులను మిశ్రమంగా వినియోగించడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.పురుగు మందులను సురక్షితంగా నిల్వ చేయడంతో పాటు సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని,లేబుల్‌పైసూచించిననిబంధనల



ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

పిచికారీ సమయంలో మాస్కులు, గ్లౌజులు, రక్షణ దుస్తులు వంటి వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించాలని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా అగ్నాస్త్రం తయారీపై విధాన ప్రదర్శన నిర్వహించారు. అగ్నాస్త్రం తయారీ విధానం, సహజ పద్ధతుల్లో పురుగుల నియంత్రణకు దాని వినియోగాన్ని రైతులకు ప్రత్యక్షంగా వివరించారు.



అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి సురక్షిత పురుగుమందుల వినియోగం, రక్షణ పరికరాల అవసరం, సహజ పురుగుల నియంత్రణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమం ముగింపులో రైతులకు అగ్నాస్త్రం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల యాదగిరి, ఏఈవో అనూరిక, బీసీఐ ప్రతినిధులు రావుల లత, సురకంటి రజిత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది స్వప్నను పరామర్శించిన ఎల్కతుర్తి గౌడ సంఘ నాయకులు

## పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం: జనగాని సురేశ్ గౌడ్, జర్నలిస్ట్ ప్రవీణ్



ఎల్కతుర్తి, ఆగస్టు 14 (జనసముద్రం)

తెలంగాణ ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎల్కతుర్తి గౌడ సంఘ నాయకులు జనగాని సురేశ్ గౌడ్, ప్రెస్‌క్లబ్ ప్రచార కార్యదర్శి, జర్నలిస్ట్ ప్రవీణ్



అన్నారు.గురువారం నల్లబెల్లి మండలంలోని పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వగ్రామానికి వెళ్లిన జనగాని సురేశ్ గౌడ్, ప్రవీణ్ ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఆయన సతీమణి పెద్ది స్వప్నను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణం ఆయన కుటుంబానికే కాకుండా తెలంగాణ ఉద్యమానికి, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన త్యాగాలు, ప్రజాసేవ, నిరంతర ప్రజా పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు.

ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలను నర్సంపేట ప్రజలు ఎప్పటికీ మరువరని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 14:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు చేపట్టిన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ నియామకాల్లో భాగంగా ఒంటిమిట్ట మండలానికి మూడు పోస్టులు మంజూరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు వీరశేఖర్, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య తెలిపారు.

మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, మంటపంపల్లిలో స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్స్), స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్) పోస్టులు, ఎంపీయూపీఎస్, చిన్న కొత్తపల్లిలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) పోస్టు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో మండలంలో మొత్తం మూడు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు అందుబాటులో ఉన్నాయని, ఎస్‌జీటీ పోస్టులు మాత్రం ఖాళీగా లేవని స్పష్టం చేశారు. అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆగస్టు 16 నుంచి 21, 2026 వరకు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ నియామకాల్లో రాత పరీక్ష ఉండదని, మెరిట్ ప్రాతిపదికన అకడమిక్ మార్కులకు 75 శాతం, ప్రొఫెషనల్ మార్కులకు 25 శాతం వెయిటేజీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నియామక కాలం 2026 సెప్టెంబర్ 1 నుంచి 2027 ఏప్రిల్ 30 వరకు, మొత్తం ఎనిమిది నెలల తాత్కాలిక ప్రాతిపదికన ఉంటుందని తెలిపారు. స్థానికంగా సంబంధిత మీ గ్రామం/మండలానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. అర్హతగా టెట్ అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, డి డి ఎల్ ఈ డి (ఎస్ జి టి), బిఈడి (ఎస్ ఏ) విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు వీరశేఖర్, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య కోరారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,ఆగస్టు 15,2026

## విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా దేశ నాయకుల చిత్రపటాలు వితరణ..




**కుందుర్పి ఆగస్టు 14, జనసముద్రం న్యూస్ ;**
మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కుందుర్పి మండలం లోని బి కొత్తూరు గ్రామనికి చెందిన ఎస్, కరియప్ప మన దేశ గొప్ప నాయకుల చిత్రపటాలను కుందుర్పి మండలంలోని పాఠశాలలకు ఉచితంగా సరఫరా చేశారు. ఈ సందర్భంగా మాయదార్లపల్లిలో దేశ నాయకుల చిత్రపటాలను కరియప్ప అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు నల్లపల్లి, విజయభాస్కర్ ఈసందర్భంగా మాట్లాడుతూ. దేశ నాయకుల చిత్రపటాలు వితరణ ఇవ్వడం వల్ల పాఠశాల విద్యార్థులు చిత్రపటాలు చూసి వారి యొక్క సేవలు గురించి తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాయదారులపల్లి పాఠశాల ఉపాధ్యాయులు తిప్పేస్వామి, విజయకుమార్, జోషి కుమార్,కవిత లు పాల్గొన్నారు

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్యాపిలిలో హైవే దిగ్బంధనం



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 ప్యాపిలి టౌన్:**
వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ వాల్మీకి ఐక్య సంఘం ఆధ్వర్యంలో ప్యాపిలిలో హైవే దిగ్బంధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మున్సిపాలిటీ 21వ వార్డు మాజీ కౌన్సిలర్, వాల్మీకి శివరాం తనవంతుగా పాల్గొని సంఘీభావం తెలిపారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. గతంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని పలు ప్రభుత్వాలు హామీలు ఇచ్చి, అసెంబ్లీలో తీర్మానాలు చేసినప్పటికీ సమస్య పరిష్కారంలో జాప్యం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్డీఏలో భాగస్వామిగా ఉండటంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
వాల్మీకుల డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు.సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే భవిష్యత్తులో పాలకులు ప్రజల నుంచి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బోయ వేణు, బోయ అనిల్, బోయ శ్రీకాంత్, బోయ శివ, బోయ వినయ్, బోయ పవన్, బోయ భవాని, బోయ వెంకట, బోయ వంశీతో పాటు వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అక్కడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియమాకానికి దరఖాస్తులు ఆహ్వానం.

**నెల్లూరు, ఆగస్టు 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా పరిధిలోని ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లాపరిషత్, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలలలో 2026-27 విద్యా సంవత్సరముగాను తాత్కాలిక ప్రాతిపదికన పని చేయుటకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం నెల్లూరుజిల్లాకు మొత్తం 441 పోస్టులు (స్కూల్అసిస్టెంట్ - 76 పోస్టులు, నెలకు గౌరవవేతనంరూ. 12,500/- మరియు సెకండరీ గ్రేడ్ టీచర్ 365 పోస్టులు, నెలకు గౌరవవేతనంరూ. 10,000/-) మంజూరుచేయబడినవి.పోస్టుల వివరాలు, సబ్జెక్టుల వారీగా ఖాళీలు, విద్యార్హతలు మరియు పూర్తి సమాచారం కొరకు జిల్లా విద్యాశాఖాధికారి అధికారిక వెబ్సైట్ డిఇఓ నెల్లూరు .50 వెబ్స్ కం నుచూడగలరు.అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన ధృవపత్రాలతోసహా సంబంధిత మండల విద్యాశాఖాధికారి ( ఎం ఈ ఓ / ఎం ఆర్ సి ) కార్యాలయంలో తేది 21లోపు అందజేయవలసిందిగా కోరడమైనది.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం స్మరించుకోవాలి" ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ"



**నెల్లూరు, ఆగస్టు 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నేడు మనం ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛ స్వతంత్ర పౌరులుగా జీవించడానికి కారణభూతులైన స్వాతంత్ర సమరయోధుల పోరాట, త్యాగాలను మనం స్మరించుకోవాలి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల. విజయశ్రీ అన్నారు. శనివారం జరుపు కోనున్న 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం నాయుడుపేట పురవీధుల్లో భారీ త్రివర్ణ పతాకంతో గాంధీ మందిరం నుండి, అంబేద్కర్ సర్కిల్ వరకు తిరంగ్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని దేశభక్తి గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లో ఉందని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ సామాజిక బాధ్యతతో దేశ అభివృద్ధిలో చులకన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండా రెపరెపలాడాలని, మన దేశ జెండా స్వాతంత్రానికి, ఐక్యత, సార్భా బహుమతి వానికి ప్రతీకాని పేర్కొన్నారు. స్వాతంత్ర పోరాటంలో అమరులైన మన పూర్వీకుల త్యాగాలను మనం గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జి నెలవల.సుబ్రహ్మణ్యం, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, పార్టీ అధ్యక్షులు786 రఫీ, సంచి కృష్ణయ్య, పార్టీ నాయకులు, జనసేన వీర మహిళలు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## మదర్ తెరిసా దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో స్వతంత్రదినోత్సవ వేడుకలు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆర్డీవో దాసిరాజు ప్రతిభ కనబరచాలనుకునేవారు పాల్గొనాలని చిక్కాల వాసు పిలుపు



**నరసాపురం ఆగస్టు 14 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
నరసాపురం దివ్యాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గంలో వశిష్ట గోదావరి నది ఒడ్డునున్న వలందర రేవులో ఉదయం 9 గంటలకు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా జండా వందన కార్యక్రమం జరుగును అనంతరం 12.30 భోజనాలు ఏర్పాట్లు చేయడం జరిగింది 1 గంటకు రాష్ట్రస్థాయి పాటలు పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలో గెలుపొందిన వారికి షీల్డ్స్ తో పాటుగా నగదు బహుమతిని ఇవ్వబడును ఇట్లు మదర్ తెరిసా నరసాపురం నియోజకవర్గ దివ్యాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల వాసు తెలిపారు.

## నరసాపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు పలు ప్రభుత్వ హాస్టల్స్ స్కూళ్లు తనికీ హాజరైన సంబంధిత శాఖ అధికారులు







**నరసాపురం ఆగస్టు 14 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి నరసాపురం పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలు, రేషన్ దుకాణాలను ఆయన పరిశీలించారు. హాస్టళు ,, పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, ఆహార నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, సరుకుల నిల్వలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రేషన్ దుకాణాలను తనిఖీ చేసి, లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ తీరును పరిశీలించారు. సరుకుల నాణ్యత, నిల్వలు, పంపిణీ రికార్డులను పరిశీలిస్తూ నిబంధనలు తప్పకుండా పాటించాలని నిర్వాహకులకు సూచించారు.
ఆహార భద్రత, నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని విజయ ప్రతాప్ రెడ్డి ఆదేశించారు. అధికారులందరూ చిత్తశుద్ధితో లంచాలకు రావు లేకుండా నిబద్ధతతో ఇక్కచుగా పనిచేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎక్కడైనా సంబంధిత శాఖలో అవకతవకలు జరిగితే తమకు వాట్సాప్ నంబర్ ద్వారా వీడియో రూపంలో తెలియజేసిన ఎడల తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల సందర్భంగా సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
లెనిన్ హై స్కూల్ హెచ్ఎం కు అభినందనలు నరసాపురం ఆన్లైన్ ఇన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెద్దిరాజును విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్ రెడ్డి కోరారు. శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన హెచ్ఎం తో పాటు విద్యార్థులతో ముచ్చటించారు.
హై స్కూల్ అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు పెద్దిరాజు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్నం భోజనం పథకంలో మెనూ తూచా తప్పకుండా అవలంబిస్తున్న స్కూళ్లలో లెనిన్ హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచిందని అందువల్ల ఆయనకు సన్మానం చేయడం జరిగిందని ఫుడ్ కమిషన్ చైర్మన్ తెలిపారు.

## కలిగిరిలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" వేడుకలు

## బైక్ ర్యాలీతో మార్మోగిన దేశభక్తి నినాదాలు. జాతీయ జెండాతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సందడి.



**నెల్లూరు, ఆగస్టు 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉదయగిరి నియోజక వర్గంలోని కలిగిరి మండల కేంద్రంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని పురస్కరించుకుని దేశభక్తి, జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా ఘనంగా వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా జిర్రావారిపాలెం నుంచి కలిగిరి ఎమ్మార్వో కార్యాలయ సెంటర్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని, సైకిల్‌పై ర్యాలీకి నాయకత్వం వహిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే కి ప్రజలు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ర్యాలీ సాగిన మార్గమంతా జాతీయ జెండాలు రెపరెపలాడుతూ, దేశభక్తి నినాదాలతో కలిగిరి వీధులు మార్మోగాయి. భారత్ మాతాకీ జై.. వందే మాతరం, జై హింద్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో కలిగిరి మండల కేంద్రం దేశభక్తి నినాదాలతో హోరెత్తింది. చిన్నారులు, యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలను చేతబూని దేశభక్తిని చాటుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ,జాతీయ జెండా మన దేశ దేశం పట్ల మనకున్న గౌరవాన్ని, బాధ్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు.
హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం కేవలం జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమం మాత్రమే కాదని, దేశభక్తి భావనను ప్రతి కుటుంబానికి, ప్రతి పౌరుడికి చేరువ చేసే మహత్తర ఉద్యమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, విద్యార్థులు అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జేసీ సోదరులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ



**జన సముద్రం న్యూస్ ఆగస్టు 14 తాడిపత్రి:**
సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ ఈరోజు మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.
అనంతరం మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిని కలిసి తాడిపత్రి నియోజకవర్గంలో మహిళా సాధికారత కోసం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలపై చర్చించారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వారు చర్చించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగంచేసుకునేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారతతోనే కుటుంబాలు, సమాజం మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.
అలాగే రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు తెలిపారు.

## సొలబంగి గ్రామానికి మినీ రేషన్ డిపో ఏర్పాటు చేయాలని జనసేన మండల అధ్యక్షులు చిట్టం మురళి వినతి





**అనంతగిరి,జనసముద్రం న్యూస్ ఆగస్టు 14:**
అనంతగిరి మండలం పినకోట పంచాయతీ పరిధిలోని సొలబంగి గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి పర్యటించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పర్యటించిన సందర్భంగా స్థానిక ప్రజలతో సమావేశమై వారి ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా సొలబంగి గ్రామస్తులు తమ ప్రధాన సమస్యగా రేషన్ సరుకుల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను మురళి దృష్టికి తీసుకువచ్చారు. తమ గ్రామానికి రేషన్ డిపో చాలా దూరంలో ఉండటంతో ప్రతినెలా రేషన్ సరుకులు తీసుకోవడానికి పినకోట పంచాయతీ కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.
"ఉదయం 6 గంటలకే గ్రామం నుంచి బయలుదేరి పినకోట పంచాయతీ కేంద్రానికి వెళ్లాలి. రేషన్ తీసుకుని తిరిగి గ్రామానికి చేరుకునేసరికి సాయంత్రం 6 గంటలు అవుతోంది. రోజంతా రేషన్ కోసం ప్రయాణించాల్సి వస్తోంది. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు." అని గ్రామస్తులు తెలిపారు.తమ గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సొలబంగి గ్రామంలోనే మినీ రేషన్ డిపో ఏర్పాటు చేయాలని వారు జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళిని కోరారు. గ్రామంలో మినీ డిపో ఏర్పాటు చేస్తే రేషన్ సరుకుల కోసం దూర ప్రాంతానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని, సమయం మరియు ప్రయాణ ఖర్చులు కూడా ఆదా అవుతాయని గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తుల సమస్యను విన్న చిట్టం మురళి వెంటనే స్పందించారు. సమస్యను పరిష్కరించే దిశగా అనంతగిరి డిప్యూటీ తహసిల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి, సొలబంగి గ్రామ ప్రజల ఇబ్బందులను వివరించారు. గ్రామానికి రేషన్ డిపో చాలా దూరంగా ఉండటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేస్తూ, అధికారికంగా పరిశీలించి వీలైనంత త్వరగా సొలబంగి గ్రామంలో మినీ రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోరారు.
ప్రజల సమస్యలను కేవలం విని వెళ్లిపోకుండా, సంబంధిత అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లడం ద్వారా పరిష్కారానికి కృషి చేస్తానని మురళి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రేషన్ వంటి నిత్యావసర సేవల కోసం ప్రజలు రోజంతా ప్రయాణించాల్సిన పరిస్థితి లేకుండా ప్రజలకు అందుబాటులోనే ప్రభుత్వ సేవలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.
సొలబంగి గ్రామంలో మినీ రేషన్ డిపో ఏర్పాటు చేస్తే గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, కూలీలు మరియు దూర ప్రయాణం చేయలేని కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని మురళి పేర్కొన్నారు.
ఈ పర్యటనలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జి. మంగళ, లక్ష్మణ్, చిన్న, దేవరపల్లి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్. బాబ్జి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర దేవుడబ్బాయి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.
సొలబంగి గ్రామ ప్రజల రేషన్ సమస్యపై వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన చిట్టం మురళి చర్యలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో మినీ రేషన్ డిపో ఏర్పాటు అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# రూ. 2.38 కోట్లతో రెడ్డిపాలెం పంచాయతీలు అభివృద్ధి.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





నెల్లూరు, ఆగస్టు 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

కొడవలూరు, రెడ్డిపాలెం పంచాయతీ లో కూటమి అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ. 2.38 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం రెడ్డిపాలెం పంచాయతీలోని ఆలూరుపాడులో ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అందరి ప్రభుత్వం మనీ, ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడంతో పాటు అనేక అభివృద్ధి పథకాలను చేపట్టిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. ప్రతి నాయకుడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ముందు గ్రామంలో ఎన్నో సమస్యలు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని వాటిలో కొన్ని అయినా పరిష్కరించి గ్రామానికి రావడం జరిగిందన్నారు. మిగిలిన సమస్యలన్నీ పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు అన్నారు. అదేవిధంగా పార్టీ సిద్ధాంతాలను నమ్మిన నాయకులు కార్యకర్తలు ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి



జనసముద్రం న్యూస్,గాజువాక, విశాఖపట్నం,ఆగస్టు15

పల్లా శ్రీనివాసరావు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే & టిడిపి రాష్ట్ర అధ్యక్షులు నివాసం వద్ద జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. తుట్టా నూక రాజు (అధ్యక్షులు) ఉరుకూటి రాజు (ప్రధాన కార్యదర్శి) గొలగాని అప్పారావు (సీనియర్ వైస్ ప్రెసిడెంట్) మాట్లాడుతూ, కార్మికుల ఉపాధి దెబ్బతీసే 673, 975 జిఓ లు రద్దు చేయాలని, 12వ పి ఆర్ సి ప్రకటించి అమలు చేయాలని, జివియంసి కాంట్రాక్టు ,/ఔట్ సోర్సింగ్ వర్కర్స్ శాశ్వత ఉద్యోగులుగా ఈనెల 17వ తేదీన జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో చర్చించి న్యాయం చేయాలన్నారు. ముద్దాడ ప్రసాదు, జే ఆర్ నాయుడు, నక్క నాగరాజు, ఆదినారాయణ, శ్రావణ్ కుమార్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధురాలి ఇంట్లో చోరీ.. నిందితుడి అరెస్ట్, నగలు రికవరీ!

## మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సత్తెనపల్లి డీఎస్పీ డాక్టర్ ఎం.వి.కె. చైతన్య

రాజుపాలెం.: )(జనసముద్రం)( నాయక్)

ఒంటరిగా ఉంటున్న ఓ వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి బంగారు ఆభరణాలు దొంగిలించిన కేసులో నిందితుడిని రాజుపాలెం పోలీసులు 48 గంటల్లోనే అరెస్ట్ చేశారని సత్తెనపల్లి డీఎస్పీ డాక్టర్ ఎం.వి.కె. చైతన్య మీడియాకు వెల్లడించారు. నిందితుడి వద్ద నుండి దొంగిలించబడిన సొత్తును పూర్తిగా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రాజుపాలెం పోలీస్ స్టేషన్లో డీఎస్పీ మీడియా తో మాట్లాడుతూ రాజుపాలెం మండలం పెదనెమలిపురి గ్రామానికి చెందిన దిగుమర్తి వెంకటరావమ్మ (80) భర్త, కొడుకు చనిపోవడంతో ఇంట్లో నివసిస్తున్నారు.

ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 3:00 నుండి 3:30 గంటల సమయంలో ఆమె తన ఇంట్లోని హాలులో మంచంపై పడుకొని ఉండగా.. ఓ గుర్తుతెలియని వ్యక్తి లోపలికి ప్రవేశించాడు. వృద్ధురాలిపై దాడి చేసి, ఆమె చేతులకు ఉన్న నాలుగు బంగారు గాజులు, ఒక ఉంగరాన్ని బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజుపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు (జతీ.చీశీ.78/2026) నమోదు చేశామన్నారు.

ఘటన జరిగిన వెంటనే సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కిరణ్ పర్యవేక్షణలో, రాజుపాలెం ఎస్ఐ సిహెచ్. మణికృష్ణ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చేపట్టామని డీఎస్పీ తెలిపారు. బాధితురాలి ఇంటికి సమీపంలోని రైస్ మిల్‌లో కూలి పని చేసే రాచకొండ శ్రీనివాసరావు అలియాస్ శ్రీను (55) ఈ దొంగతనానికి పాల్పడినట్లు సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు



గుర్తించారు.ఈ రోజు (14.08.2026) మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో కొండమోడు జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశామని, అతని వద్ద నుండి చోరీకి గురైన 4 బంగారు గాజులు, ఒక ఉంగరాన్ని పూర్తిగా రికవరీ చేశామని డీఎస్పీ వివరించారు. నిందితుడిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి, అతని కదలికలపై గట్టి నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. కేవలం 48 గంటల్లోనే కేసును ఛేదించి రికవరీ చేసిన ఎస్ఐ మణికృష్ణ, సిబ్బందిని ఈ సందర్భంగా డీఎస్పీ అభినందించారు బంగారు ఆభరణాలు ధరించే వృద్ధ మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వారి రక్తసంబంధీకులు వారికి రక్షణగా ఉండేలా చూసుకోవాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. మహిళలు, బాలికలు, వృద్ధులపై నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# అగ్రి ఎక్స్పో కిసాన్ మేళా

నెల్లూరు, ఆగస్టు 14, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా తీర్చిదిద్దడం, వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం లక్ష్యంగా “అగ్రి ఎక్స్‌పో మరియు కిసాన్ మేళా2026“ కార్యక్రమాన్ని ఆగస్టు 19వ తేదీన నెల్లూరులోని ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు.

ఉదయం 9.00 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన అత్యాధునిక సాంకేతికతలు, వినూత్న వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ టెక్నాలజీ, ఆధునిక విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, సూక్ష్మపోషకాలు, పశుసంవర్ధక పరికరాలు, మత్స్యపాలన సాంకేతికతలు, ఉద్యానవన పరికరాలు, అలాగే ఇతర నూతన ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయి.

అదేవిధంగా, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, వ్యవసాయ నిపుణుల సలహాలు, ప్రత్యక్ష సాంకేతిక ప్రదర్శనలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించబడతాయి.

వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు చెందిన యంత్రాలు, పరికరాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాంకేతిక ఉత్పత్తుల తయారీదారులు, డీలర్లు, స్టార్టప్‌లు, వివిధ సంస్థలు, రైతులు, వ్యవసాయ విద్యార్థులు మరియు వ్యవసాయ రంగంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అగ్రి ఎక్స్‌పో మరియు కిసాన్ మేళా2026లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగాజిల్లా వ్యవసాయాధికారి ఆహ్వానించారు.

# డ్రగ్స్ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టాలను అమల్లోకి తెచ్చింది

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.
సుబ్రహ్మణ్యం. ఆగస్టు.14.

ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలను అమల్లోకి తెచ్చిందని ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ అన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నషా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా గుడివాడ పట్టణంలో ఈగల్ టీం పోలీసులు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో నో డ్రగ్స్ అనే నినాదంతో ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఈగల్ టీం సభ్యులు ప్రజా ప్రతినిధులు ఎన్టీఆర్ స్టేడియం నుండి ఏలూరు రోడ్డు మీదగా వెళ్లి డ్రగ్స్ మహమ్మారి వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఐ జి




అశోక్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాలను అమల్లోకి తెచ్చిందన్నారు. డ్రగ్స్ వాడిన కొనుగోలు చేసిన సరఫరా చేసిన అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ సరఫరా గురించి పౌరులకు వివరాలు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని ఐజి కోరారు ఈగల్ ఎస్పీజీ స్వరూపారాణి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ రవాణాపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని రక్ష అమ్మినా కొనుగోలు చేసిన సరఫరా చేసిన ఎన్ డి పి ఎస్ చట్టం కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు విద్యావంతులు డ్రగ్స్ బారిన పడుకున్నారని. ఉద్యోగాల కొరకు మెట్రో నగరాలకు వెళ్లినవారు సింథటిక్ డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారు అన్నారు. డ్రగ్స్ నివారణకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము ఆర్డీవో బాలసుబ్రమణ్యం డీఎస్పీ పాలా శ్రీనివాస్ సిఐలు శ్రీనివాస్ అనీష్ ఈగల్ సీఐ రవీంద్ర గుడివాడ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు విద్యార్థులు ప్రజా ప్రతినిధులు పోలీసులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# పినకోట, జినాబాడు పంచాయతీల్లో జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి పర్యటన

## మంచినీరు, రోడ్లు, విద్య విధి దీపాలు సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన మురళి



అనంతగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 14

అనంతగిరి మండలం పినకోట పంచాయతీ పరిధిలోని బలగరువు, మల్లంపేట, కొరపర్తి గ్రామాలతో పాటు జినాబాడు పంచాయతీ పరిధిలోని దిబ్బపాలెం గ్రామాల్లో జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి గురువారం విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్య, రహదారుల సమస్య, విద్యకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై ప్రజలతో మాట్లాడి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేవలం అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో నేరుగా మాట్లాడి చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని మురళి తెలిపారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల ప్రజల నుంచి సమస్యలను సేకరించి, అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాలపై సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరించారు.

కొరపర్తి అంగన్వాడీ భవన నిర్మాణంపై ఆగ్రహం

కొరపర్తి గ్రామంలో పవన్ కళ్యాణ్ గారి సొంత నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని కూడా జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి పరిశీలించారు. ఈ భవన నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని, నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అంగన్వాడీ భవనం నిర్మాణానికి సంబంధించి ట్రైబల్ వెల్ఫేర్ జేఈ గణేష్ మరియు కాంట్రాక్టర్ కలిసి నాసిరకం పనులు చేయించి ప్రజాధనాన్ని/నిధులను సద్వినియోగం చేయకుండా వ్యవహరించారని ఆరోపణలు

వస్తున్నాయని, అయితే పనుల నాణ్యతను పరిశీలిస్తే పలు లోపాలు కనిపిస్తున్నాయని మురళి పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ గారి సొంత నిధులతో నిర్మించిన భవనం కావడంతో ఇలాంటి నాసిరకం పనులను ఏమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

భవనం నిర్మాణంలో జరిగిన పనుల నాణ్యత, వినియోగించిన సామగ్రి, నిర్మాణ ప్రమాణాలపై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపించాలని ఆయన కోరారు. ఈ వ్యవహారాన్ని జనసేన పార్టీ అధినేత, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్తానని చిట్టం మురళి తెలిపారు. ప్రజల కోసం నిర్మించిన భవనాలు నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని, సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన అన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం

పినకోట, జినాబాడు పంచాయతీల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, విద్య తదితర సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో మురళి ఫోన్‌లో మాట్లాడారు. గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు.

గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా మురళి మాట్లాడుతూ, “ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం జనసేన నాయకుల బాధ్యత. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాం. గ్రామాల్లో మంచినీరు, రోడ్లు, విద్య వంటి ప్రాథమిక సదుపాయాలు మెరుగుపడే వరకు నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తాం” అని తెలిపారు.

ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు జనసేన పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించడం కొనసాగిస్తారని, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి పనిచేస్తామని ఆయన అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

ఈ పర్యటనలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుజ్జెల మంగళ, కార్యదర్శి లక్ష్మణ్, చిన్న, జినాబాడు పంచాయతీ కార్యదర్శి జమ్మ రాజు, పినకోట పంచాయతీ నాయకులు దేముడు (ఠాగూర్), గడ్డి దొర, పైడితల్లి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడిన జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి పర్యటనకు స్థానిక ప్రజలు సానుకూలంగా స్పందించారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబయిన మొగల్తూరు తహసిల్దార్ కార్యాలయం

మొగల్తూరు ఆగస్టు 14
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మొగల్తూరు తహసిల్దార్ కార్యాలయం ముస్తాబవుతోంది.

తహసిల్దార్ అబ్దుల్ ఫరూక్ ఆదేశాల మేరకు కార్యాలయ ఆవరణంలో పలు అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను చేపడుతున్నారు.

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేశారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆవరణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

జాతీయపతాకావిష్కరణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను సైతం పూర్తి చేస్తున్నారు.వేడుకలకు వచ్చే అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తహసిల్దార్ సూచించినట్లు అధికారులు తెలిపారు.

రక్తదానం చేసి దేశభక్తిని చాటిన తహసిల్దార్ అబ్దుల్ ఫరూక్




స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మొగల్తూరు తహసిల్దార్ అబ్దుల్ ఫరూక్ రక్తదానం చేశారు. దేశ స్వాతంత్ర్యాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా సేవాభావంతో పాటు తనకున్న దేశభక్తిని చాటారు.



సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం అభినందనీయమని మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, పలువురు పేర్కొన్నారు.

# నరసాపురం సూర్య కళాశాల విద్యార్థులతో 100 అడుగుల జాతీయ జెండా బారీ ర్యాలీ

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న
- ప్రభుత్వ వీప్ బొమ్మిడి నాయకర్,
- సూర్య కళాశాల కరస్పాండెంట్ బ్రహ్మజీ

నరసాపురం ఆగస్టు 14
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

80వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సూర్య కళాశాల విద్యార్థులతో కలిసి 100 అడుగుల జాతీయ జెండాతో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశభక్తి భావం




ప్రతి భారతీయుడి హృదయంలో నిత్యం ఉండాలని, యువత స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా మన ఐక్యతకు, సమగ్రతకు, దేశ గౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రతి



ఒక్కరూ ఘనంగా నిర్వహించి దేశభక్తిని చాటాలని కోరారు. ఈ ర్యాలీలో జనసేన పార్టీ నాయకులు, సూర్య కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేపట్టిన..రీ సర్వేతో సమగ్ర భూ సమస్యలకు సత్వర పరిష్కారం..!

## మున్సిపల్,రెవిన్యూ రివ్యూలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 14; కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేతో సమగ్ర భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, శాఖలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని

తహశీల్దారులకు సూచించారు. రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యలపై సత్వర పరిష్కార మార్గాలు వెతకాలని కోరారు. రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ వంటి పథకాలపై అవగాహన పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పట్టణంలో ఆనాడు టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. సమీక్ష అనంతరం ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.., 2014-2019 టీడీపీ ప్రభుత్వంలో దాదాపు 25 వేల కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించామని, తరువాత అధికారంలోకి వచ్చిన సైకో ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి, అరాచకాన్ని పెంచిపోషించిందని ఆరోపించారు. రాష్ట్ర సంపదనలు లూటీ చేసి, ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం ఉగ్రవాది జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. వెంటిలేటర్ పై ఉన్న అన్నీ రంగాలను పుంజుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశ్రమించని పోరాటం చేస్తున్నారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్య వ్యవస్థ అత్యంత బలంగా తయారు అవుతోందని చెప్పారు. ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారంతో ప్రజలకు చేసిన మంచిని వివరిస్తున్నామని చెప్పారు. మాచర్ల నియోజకవర్గంలో ఒక ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని వెల్లడించారు. త్వరలో మొదటి ఫేజ్ కింద 500 ఎకరాల్లో ఇండస్ట్రీరియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా ఉపాధి రంగం ఈ ప్రాంతంలో ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయపురిసౌత్ నందు నిర్మాణం అవుతున్న ఎయిర్ పోర్ట్ తో టూరిజం మరింత వృద్ధి చెందుతుందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కృషితో సాగు, తాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటునట్లు చెప్పుకొచ్చారు. బుగ్గవాగు రిజర్వాయర్, మల్లవరం మేజర్ ఆయకట్టు రైతులకు సాగునీటిని పుష్కలంగా అందించేందకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాలు సర్వనాశనం చేసి, రోడ్డెక్కి ధర్నాలు చేయడానికి జగన్ అండ్ బ్యాచ్ కు సిగ్గులేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎద్దేవా చేశారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ. 2 లక్షల విరాళం.



నిత్యాన్నదాన విరాళం అందించిన దాతలను అభినందిస్తున్న ఈవో వి త్రినాథరావు, సూపర్నెంట్ ఐవి రామారావు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు14 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు ద్వారా 2,01,232 రూపాయలు సమకూరింది. శుక్రవారం గుంటూరు జిల్లా మంగళగిరి వాస్తవ్యులు దామర్ల వెంకట నరసింహ దంపతులు రూ.1,00,116/- విరాళాన్ని మరొక భక్తుడు పశ్చిమగోదావరి జిల్లా మాగొల్లు వాస్తవ్యులు దంపతులు 1,01,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు.

దేవస్థానం ఈవో వి త్రినాథరావు, సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# వైకాపా పరిపాలనలో భూ అక్రమాలు

## శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



నెల్లూరు, ఆగస్టు 14, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో సర్వేపల్లి నియోజకవర్గం నందు భూ అక్రమాలు అధికంగా జరిగాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన నియోజకవర్గంలోని పూడిపర్తి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ పరిపాలనలో 100 కోట్లకు పైగా విలువైన భూమిని అప్పటి పాలకులు తొమ్మిది కోట్లకే సంతర్పణ చేశారని ఆయన ఆరోపణ చేశారు. మంత్రిగా పనిచేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు దోచి పెట్టినట్టు ఎమ్మెల్యే విమర్శించారు. భూ అక్రమాల గురించి అధికారులు వాస్తవాలు బయటకు తీసారని అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పైకాప నాయకులు ఉత్తుత్తి సంతకాలు పెట్టి పొజిషన్ పత్రాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో అభివృద్ధి సాధిస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా హర్ ఘర్ తిరంగా యాత్ర

తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 14/ జనసముద్రం న్యూస్ :

సీతానగరంలో : స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ప్రారంభించి ప్రధాన వీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని, జాతీయ జెండా గౌరవాన్ని కాపాడాలని అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, ఎంపీడీవో ఎం భారతి, ఏవో సుబ్రహ్మణ్యం, ఎంఈఓ స్వామి నాయక్, ఏపీఓ సత్యవతి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాటవరంలో : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటవరం నందు తిరంగా యాత్ర కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మణుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.



కాటవరంలో విద్యార్థులు ర్యాలీ

ఈ సందర్భంగా సుమారు 500 మీటర్ల గల జాతీయజెండాతో విద్యార్థులు ర్యాలీని నిర్వహించగా. ఈ ర్యాలీని బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టాడి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గూడపాటి జయరామ్, కరోతి లక్ష్మి, కోటా కృష్ణకుమారి, భాస్కరరావు, సుబ్బరాజు, రామకృష్ణ, ఖండవల్లి సాయి, చిట్టూరి రంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు ఏ.సత్య శ్రీనివాస్, కే. ఎస్. బి. సత్తిబాబు, ఎమ్. సంగీత, జి.హిమజ, జి. శ్రీదేవి, ఎన్ తులసి, పిఈటి కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సీతానగరం ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించిన విద్యార్థులు మరియు అధికారులు

# శభాష్ బొర్రం పేట ప్రజలారా



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 14

అల్లూరి జిల్లా కొయ్యురు మండలం లో ఉన్న బొర్రం పేట నుండి చింత పూడి, గింజర్తి,, రోడ్డు చింతలపూడిగ్రామాలకు వెళ్ళేటప్పుడురహదారిలో ఎత్తయినగాటి ఉంది శిదిలమై ప్రయాణికులు ప్రయాణం చేయుటకు ఇబ్బందిగా,,పడేఅంతా ప్రమాదకరమైన విదంగా పూర్తిగా రహ దారి శిదిలం అయ్యింది ఈ రహ దారి నిర్మాణం చేపట్టిదాదాపు 15సంవత్సరాలు గత గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పసుపు లేటి బాలరాజు ఉన్న టైం లో నిర్మాణం చేసింది అప్పటి నుండి ఇప్పటి వరకూ ప్రభుత్వములు మారుతున్నాయి,, ప్రజా ప్రతినిధులు మారుతున్నారు వాగ్దానాలు చేస్తున్నారు ఓట్లు అడుగుతున్నారు గెలుస్తున్నారు కాని ప్రజల కష్టాలు సమస్య లు పట్టించుకోరు ఇలాంటి పరిస్థితి లో రహదారి ప్రయాణికులు వెళ్ళటానికి రావటానికి ఎంతో ఇబ్బందిపడుతున్న తరుణంలో ఎవరు పట్టించుకోరు పట్టించుకోలేదు ప్రజా అభివృద్ధి లో ప్రాముఖ్యం విద్య,, వైద్యం,, రహదారులు ఇవి ఎవరు పట్టించుకొని పనులను చేస్తారో ఆ నాయకులు ప్రజల గుండెల్లో ఎప్పటికి నిలిచి ఉంటారు. పట్టించు కొనే నాధుడు లేదు కాబట్టే బొర్రం పేట గ్రామ ప్రజలు అందరు ఒక మాటలో నిర్ణయం తీసుకోని తట్ట,, బుట్ట,, గునపం,, పారా పట్టుకొని, స్త్రీలు, పురుషులు కలిసి ఇబ్బందిగా ఉన్న రహ దారిని గ్రావెల్ మట్టి తో గోతులు కప్పి కొయ్యురు,వెళ్ళాలిముఖ్య ఆఫీస్ లకు అనగా తహసీల్దార్,, ఎమ్.పి డివో,, విద్యాశాఖ,, పోలీస్ స్టేషన్,, ఇలా వెళ్ళాలి అంటే,, ప్రతికులంగా ఉంది దాదాపు సుమారుగా 15గ్రామాలలో ప్రజలు ప్రయాణం చేస్తారు ఈ విషయం మానత్వము తో ఆలోచన చేసిన బొర్రం పేట పంచాయతీ,, బొర్రం పేటలో ఉన్న గ్రామ ప్రజలు అందరు మేలు కోరుకుంటూ అందరు కోసం రహదారి గుంతలు కప్పి మంచి పని చేశారు,

ప్రజలు ఎదురు చూపులు చూస్తున్నారు

మండలం లో ఉన్నత అధికారులు అందరూ మంచి నివేదిక అందించి రహదారి బాగుచేయుటకు సహాయం చెయ్యాలని ప్రజలు విన్నపం పత్రిక మూలముగా తెలియజేస్తున్నారు.

# ఆధ్యాత్మిక సోయగాలతో వేయికాళ్ల మండప అద్భుత నిర్మాణం

- నేడు దోకిపర్రు వెంకన్న సన్నిధిలో వేయికాళ్ల మండప ప్రారంభం....
- చేయి తిరిగిన కళాకారులతో దేవతామూర్తుల భారీ ప్రతిమల ఏర్పాటు...
- నానాటికీ తండోపతండాలుగా పెరుగుతున్న భక్తకోటి...
- కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నగా అనతికాలంలోనే భూ సమేత శ్రీ వేంకటేశ్వరుడు ప్రసిద్ధి...



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రమణ్యం. ఆగస్టు.14.

మండలంలోని దోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో ఆధ్యాత్మిక సోయగాలతో వేయికాళ్ల మండప అద్భుత నిర్మాణం చేశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేతలు, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ వేయికాళ్ల మండపం నిర్మించారు. ఈ మండప ప్రారంభోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ మండపంలో నిర్మించిన ప్రతి స్తంభంపై ఒక వైపు లక్ష్మీ దేవి అవతారాలు, మహా విష్ణు అవతారాలతో కళాత్మక విగ్రహాల సోయగాలు సాక్షాత్కరిస్తాయి. ఏ దేవతా మూర్తిని పూజిస్తే... ఎలాంటి కోర్కెలు తీరతాయో అనే విషయాలను కూడా వేదపండితులు శిలా ఫలకాలపై లిఖించారు. హైదరాబాదుకు ఖైరతాబాదు భారీ వినాయక విగ్రహాన్ని నిర్మించిన సి.రాజేంద్రన్ స్వామివారి ఆలయాన్ని నిర్మించారు. ఆయనే ఈ మండప నిర్మాణాలను వేలాది మంది కార్మికులతో శరవేగంగా నిర్మించారు. దూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన చేయి తిరిగిన కళాకారులచే వేయికాళ్ల మండపంతో పాటు విష్ణుమూర్తి, హనుమంతుడు, గరుత్మంతుడు, శ్రీ వేంకటేశ్వరుడు, శంఖు చక్రాలు వంటి దేవతామూర్తుల భారీ ప్రతిమల సొబగులను స్వాగత ద్వారం వద్ద తీర్చిదిద్దారు. లక్ష్మీదేవి, శేష పానుముపై మహా విష్ణు, కోనేరు, స్వామివారి కాలక్షేప మండపం, దేవస్థాన భారీ ప్రహరీపై ఆధ్యాత్మికతతో ఒకటేమిటి ఎన్నో ఆధ్మాతిక సౌరభాలతో ఇలలో వైకుంఠపురాన్ని భక్తులు తిలకించే విధంగా కళాత్మకత ఉట్టి పడుతుంది. దీనితో శని, ఆదివారాలు 30వేల నుంచి 40వేల మంది భక్తులు స్వామివారి సన్నిధికి విచ్చేస్తున్నారు. అనతి కాలంలోనే కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నగా ప్రసిద్ధి గాంచారు.

# స్వతంత్ర దినోత్సవం వేడుకలకు చీఫ్ గెస్ట్ గా ముక్కా సాయి వికాస్ రెడ్డికి ఆహ్వానం




రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఆగస్టు 14 రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ :

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02, హెచ్ డబ్ల్యు హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఓబులవారిపల్లి మండలం టిడిపి మండల అధ్యక్షులు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారికి రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి కార్యాలయం నందు ప్రత్యేక ఆహ్వానం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్య స్వామి ప్రత్యేకంగా ఆహ్వానించారు వివరాలలోకి వెళితే రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతోమందికి వరాలు అందిస్తున్న వరలక్ష్మి రెడ్డి కాబోయే ప్రభుత్వ గవర్నర్ కోట,ఎమ్మెల్సీ రేసులో ఉన్న ముక్కా వరలక్ష్మి రెడ్డి పేద విద్యార్థులకు అందించిన ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీ నేడు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న నూతన యూనిఫామ్ బట్టలను వారి తలయుడు ఓబులవారిపల్లె మండల టిడిపి అధ్యక్షులు సాయి వికాస్ రెడ్డి చేతులు మీదుగా విద్యార్థులకు అందిస్తారని చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి పత్రికా రంగానికి ప్రత్యేకంగా తెలిపారు.

# వైభవంగా తొలి శ్రావణ శుక్రవారం వేడుకలు







జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.14.

మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసిన వేద పండితులు పంచామత అభిషేకములు నిర్వహించారు.

అనంతరం సహస్రనామ కుంకుమార్చనలతో పాటు శ్రీ అమ్మవారికి పంచహారతులు నక్షత్ర హారతి, పంచదీప హారతి, సింహ హారతి, నాగ హారతి, కుంభహారతి, కర్పూర హారతులను నిర్వహించారు.

అలాగే ప్రతి శుక్రవారం నిర్వహించే అమ్మవారి దేవస్థానంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని దాతలు శేరీ దగ్గుమిల్లి వాస్తవ్యులు జన్ను శివ కుమార్, లక్ష్మీరాణి దంపతులు కుమారుడు కార్తికేయ, కుమార్తె దివిజచే అన్నప్రసాద వితరణ చేపట్టారు.

దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడ రవీంద్రబాబు, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్ పాల్గొన్నారు.

అలాగే గుడ్లవల్లేరు శ్రీ గంగానమ్మ అమ్మవారి భారీ విగ్రహానికి లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ ముప్పిరిశెట్టి ఉమాశంకర్, లక్ష్మీ రాజరాజేశ్వరీ దంపతులు ప్రత్యేక పూజలు ఒనరించారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram